తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ


భద్రాద్రి కొత్తగూడెం  సూర్యాపేట  యాదాద్రి భువనగిరి

బుధవారం 25 మార్చి 2026

పేజీలు : 8

Follow :






# చండూరు గ్రామాల్లో గ్యాస్ సంక్షోభం

- ఖాళీ సిలిండర్లతో ప్రజల రోదన ?జోరుగా బ్లాక్ మార్కెట్ దందా..!
- గ్యాస్ కొరతను ఆసరాగా చేసుకుని అక్రమార్కులు రంగంలోకి..
- బ్లాక్ మార్కెట్‌లో రూ.2000 నుంచి రూ.2500/-
- గ్యాస్ బుక్ చేసినప్పటికీ, “నో స్టాక్”
- పంపిణీలో క్రమశిక్షణ లోపం, అధికారుల పర్యవేక్షణ లోపం..

**చండూరు,మార్చి 24 (జనంసాక్షి)**
అంతర్జాతీయ పరిణామాల ప్రభావం స్థానిక జీవన విధానాలపై ఎలా పడుతుందో చండూరు మండలంలోని గ్రామాల్లో స్పష్టంగా కనిపిస్తోంది. ఇరాన్?ఇజ్రాయెల్ ఉద్రిక్తతల నేపథ్యంలో వంటగ్యాస్ సరఫరా వ్యవస్థ పూర్తిగా దెబ్బతిని, గ్రామీణ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. మిగతా 2లో



# ఇసుక లారీలు అడ్డగించిన గ్రామస్థులు

**బూర్గంపహాడ్ మార్చి 24 (జనంసాక్షి)**
కొత్తగూడెం జిల్లా ఇసుక లారీల వల్ల గ్రామంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని.. మితిమీరిన లారీల రాకపోకలతో సిమెంటు రోడ్లు సైతం కుంగిపోయి భారీగా గుంతలు ఏర్పడుతున్నాయని ఆగ్రహించిన గ్రామస్థులు మంగళవారం మండలకేంద్రమైన బూర్గంపహాడ్ లో ఇసుక లారీల రాకపోకలను అడ్డుకున్నారు. మండల పరిధిలోని సోంపల్లి కిన్నెరసాని వాగులో ఏర్పాటు చేసిన అధికారిక ఇసుక ర్యాంపు నుంచి గత కొన్నిరోజులుగా ఇసుకను లారీలతో తరలిస్తూ గ్రామస్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఇసుక లారీలు వెళ్లే మార్గంలో విద్యార్థుల వసతిగృహం, బ్యాంకు, పోస్టాఫీసులు ఉండటంతో నిత్యం వందల సంఖ్యలో విద్యార్థులు, ప్రజలు ఈ రహదారి గుండా ప్రయాణిస్తుండటంతో ఇసుక లారీల రాకపోకల వల్ల ఎలాంటి ప్రమాదం ఎప్పుడు సంభవిస్తుందోనని భయాందోళనలు చెందుతున్నారు. ఈ క్రమంలో అడ్డూ అదుపు లేకుండా వస్తున్న ఇసుక లారీలను గ్రామస్థులు అడ్డుకుని నిరసన తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న ఎస్ ఐ మేడా ప్రసాద్ సిబ్బందితో అక్కడకు చేరుకుని గ్రామస్థులతో మాట్లాడి ఉన్నతాధికారుల దృష్టికి సమస్య తీసుకువెళ్లి పరిష్కరించేలా కృషిచేస్తామని శాంతింపచేయడంతో గ్రామస్థులు ఆందోళన విరమించారు.

## భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా

# కీలక నిర్ణయాలు

### దశాబ్దం తర్వాత గిరిజన గ్రామాల్లో కలెక్టర్ చంద్ర శేఖర్ పర్యటన



4లో

# భూముల రిజిస్ట్రేషన్ పనులకే పరిమితమైన తహసిల్దార్

- మిగతా పనులను పట్టించుకోని తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది..!
- ప్రజలకు అందుబాటులో లేని మండల రెవిన్యూ అధికారి



**పి.ఏ.పల్లి,మార్చి 24(జనంసాక్షి)**
పి.ఏ.పల్లి మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ భూముల రిజిస్ట్రేషన్ పనులను మాత్రమే పట్టించుకుంటున్నారని,ప్రజల నుండి వచ్చే దరఖాస్తులను అసలు ఏ మాత్రం పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.మంగళవారం నాడు వివిధ పనుల నిమిత్తం తహసీల్దార్ కార్యాలయానికి రాగ తహసీల్దార్ భూముల రిజిస్ట్రేషన్ చేస్తుండగా, కొంతమంది కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం మండల రెవిన్యూ అధికారి కొరకు మిగతా 2లో

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

### గుర్తు తెలియని వాహనం ఢీకొని నిమ్మ నాగయ్య మృతి



**మాడుగులపల్లి, మార్చి 24( జనం సాక్షి):**
మండల కేంద్ర సమీపంలోని కుక్కడం సాల్వెన్సీ మిల్లు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో నిమ్మ నాగయ్య అనే వ్యక్తి మరణించారు. మాడుగులపల్లి ఎస్సై కృష్ణయ్య తెలిపిన వివరాల ప్రకారం మిర్యాలగూడ సుందర్ నగర్ నాగయ్య మంగళవారం అర్ధరాత్రి దాటాక సుమారు 01:00 గంటల సమయంలో మిగతా 2లో

### రాష్ట్ర ప్రభుత్వం తెలుగు పద్య నాటకాలను

# ప్రోత్సహించాలి

### తెలుగు నాటక సమాజాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గిలకత్తుల పుల్లయ్య, గుండు వెంకటేశ్వర్లు

2లో



# చండూరు గ్రామాల్లో గ్యాస్ సంక్షోభం

గత కొన్ని రోజులుగా గ్యాస్ సిలిండర్లు అందకపోవడంతో, ఖాళీ సిలిండర్లతో ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్యాస్ కొరతను ఆసరాగా చేసుకుని అక్రమార్కులు రంగంలోకి దిగారు. వాణిజ్య సిలిండర్ల కొరత కారణంగా హోటల్ యజమానులు గృహ వినియోగ గ్యాస్ వైపు మళ్లడం, పరిస్థితిని మరింత దిగజార్చింది. ఈ అవకాశాన్ని ఉపయోగించుకున్న కొందరు డెలివరీ సిబ్బంది మరియు మధ్యవర్తులు సిండికేట్‌గా ఏర్పడి, సబ్సిడీ సిలిండర్లను బ్లాక్ మార్కెట్‌లో రూ.2000 నుంచి రూ.2500 వరకు అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.గ్యాస్ బుక్ చేసినప్పటికీ, "స్టాక్ లేదు" అనే సమాధానమే వినియోగదారులకు అందుతోంది. నెల రోజులుగా ఎదురుచూస్తున్నా సిలిండర్ రాకపోవడంతో, చాలామంది మళ్లీ కట్టెల పొయ్యి వైపు మొగ్గు చూపుతున్నారు. ఏజెన్సీల వద్దకు వెళ్లినా సరైన సమాధానాలు రాకపోవడంతో ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోంది.క్షేత్రస్థాయిలో అనేక సమస్యలు వెలుగులోకి వస్తున్నాయి. పంపిణీలో క్రమశిక్షణ లేకపోవడం, అధికారుల పర్యవేక్షణ లోపం, అలాగే కృత్రిమ కొరత సృష్టించి బ్లాక్ మార్కెట్‌కు మళ్లిస్తున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ఈ నేపథ్యంలో చండూరు మండల ప్రజలు జిల్లా అధికారులను వెంటనే స్పందించాలని డిమాండ్ చేస్తున్నారు. ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, అక్రమ విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. సామాన్య ప్రజలకు సకాలంలో గ్యాస్ సరఫరా అందేలా చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

# వీర హనుమాన్ విజయయాత్రకు భువనగిరిలో సన్నాహాలు జోరుగా పోస్టర్ ఆవిష్కరణ

భువనగిరి టౌన్, మార్చి 24 (జనం సాక్షి)

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ఎంఎన్ఆర్ గార్డెన్స్‌లో బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో వీర హనుమాన్ విజయయాత్ర ర్యాలీ సన్నాహక సమావేశం ఘనంగా నిర్వహించారు. వర్కింగ్ ప్రెసిడెంట్ పోల శ్రీనివాస్ గుప్తా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ర్యాలీకి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి గీస ఆనంద్ మాట్లాడుతూ, త్యాగమయ జీవితంతో మానవ సమాజానికి ఆదర్శంగా నిలిచిన హనుమంతుని మార్గంలో నడుచుకుంటూ ధర్మ రక్షణకు కట్టుబడాలని పిలుపునిచ్చారు. రామరాజ్య స్థాపన లక్ష్యంగా సమాజంలోని ప్రతి వర్గం కలిసిరావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.జిల్లా కన్వీనర్ బింగి భరత్ కుమార్ మాట్లాడుతూ, ఏప్రిల్ 2వ తేదీ గురువారం నిర్వహించనున్న వీర హనుమాన్ విజయయాత్ర ర్యాలీలో యువత పెద్దఎత్తున పాల్గొని తమ శక్తిని ప్రదర్శించా లని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్, వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల వెంకటేష్, ఆర్ఎస్ఎస్ జిల్లా సంఘచాలక్ బాదం ప్రకాష్ జీ, విభాగ్ సహకార్యవహ తాడెం పాండుజీ, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాశం భాస్కర్, కౌన్సిలర్ నాకోటి నరేష్, హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి ప్రతినిధి దేవరకొండ నరసింహాచారి తదితరులు పాల్గొన్నారు.అలాగే విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్, బిజెపి మరియు ఇతర అనుబంధ సంస్థల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# పలువురిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే డా.గాదరి కిశోర్

**నూతనకల్ మార్చి24 ( జనంసాక్షి)**

మండలంలో పలు ప్రాంతాల్లో ప్రమాదాలు అనారోగ్యంతో బాధపడుతున్న వారిని తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డా. గాదరి కిశోర్ కుమార్ పరామర్శించారు మంగళవారం బాధితులను స్వయంగా కలిసి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని ధైర్యం చెప్పారు పెద్దనెమిల గ్రామానికి చెందిన మండల విలేకరి తాటి చెట్టు పై నుంచి పడిపోవడంతో గాయపడగా ఆయనను పరామర్శించారు మాజీ ఎంపీటీసీ సురకంటి జానమ్మ యాదగిరి రెడ్డి అనారోగ్యంతో బాధపడుతుండటంతో వారిని కూడా కలిసి ఆరోగ్యంపై అడిగి తెలుసుకున్నారు. బీఆర్ఎస్ నాయకుడు నాగెల్లి వీరస్వామి తండ్రి సాయిలు ఇటీవల కాలంలో చెరువులో పడి చనిపోవడం జరిగింది కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు అదేవిధంగా రోడ్డు ప్రమాదంలో గాయపడిన బీఆర్ఎస్ యువజన నాయకుడు కనకం గణేష్‌ను, అలాగే దిర్శనపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బీఆర్ఎస్ నాయకుడు చక్రధర్, రమేష్‌లను పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మున్న మల్లయ్య యాదవ్, మద్దిరాల మండల పార్టీ అధ్యక్షులు ఎస్ఏ రజాక్, పెదనేమిల సర్పంచి లావణ్య మధుసూదన్ రెడ్డి, మహేశ్వరం మల్లికార్జున్, గాడుదుల లింగరాజు యాదవ్, బిఆర్ఎస్ మండల నాయకులు బత్తుల సాయిలు గౌడ్, కనకటి వెంకన్న, సోడి లింగారెడ్డి, జక్కి పరమేష్, కప్పల రామ్మూర్తి గౌడ్, రేసు వెంకటేశ్వర్లు, బత్తుల విద్యాసాగర్, తదితరులు పాల్గొన్నారు.



# భూముల రిజిస్ట్రేషన్ పనులకే పరిమితమైన తహసిల్దార్

ఎదురు చూస్తున్నారు.ఆయన అందుబాటులో లేకపోవడంతో ప్రజలు అసహనం వ్యక్తం చేశారు. వివిధ పనుల నిమిత్తం తహసిల్దార్ కార్యాలయానికి వచ్చే ప్రజలు మా సొంత పనులు వదులుకొని కార్యా లయం చుట్టూ రెండు,మూడు రోజులు తిరగాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి వివిధ పనుల నిమిత్తం తహసిల్దార్ కార్యాలయానికి వచ్చే ప్రజల సమస్యలను త్వరగతిన స్పందించి పరిష్కరించాలని కోరుతున్నారు.

**రికార్డు రూంలో పైసా లేనిదే ఫైల్ కదలదు..?**

పి.ఏ.పల్లి తహసీల్దార్ కార్యాలయంలో పహాణిల పనుల నిమిత్తం వచ్చే ప్రజలకు పైసా లేనిదే ఫైల్ కదలదని ఆరోపణలు ఉన్నాయి.ఒక్కో పనికి పనిని బట్టి 100 నుండి 300 వరకు వసూలు చేస్తున్నారని,రాజకీయ నాయకులు వస్తే పని వెంటనే చేస్తున్నారని,అమాయక ప్రజల దరఖాస్తులను అసలు పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు.ఇప్పటికైనా పైసా లేకుండా పని జరిగేలా చూడాలని ప్రజలు రెవిన్యూ ఉన్నతధికారులకు మోరపెట్టుకుంటున్నారు.

# ఓటర్ల జాబితాను తప్పులు లేకుండా నిర్వహించాలి ఆర్డీవో వేణుమాధవరావు

**పెన్ పహాడ్, మార్చి 24 ( జనంసాక్షి) :**



రాబోయే ఎన్నికల దృష్ట్యా పారదర్శకమైన, తప్పుల్లేని ఓటర్ల జాబితాను రూపొందిం చడమే ప్రధాన లక్ష్యమని ఆర్డీవో వేణుమాధవరావు అన్నారు. ఎస్.ఐ.ఆర్ ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో బూత్ లెవెల్ ఆఫీసర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ, 2002 ఓటర్ల జాబితాను ప్రస్తుత 2025 ఓటర్ల జాబితా క్షుణ్ణంగా సరిపోల్చుతూ, అర్హులైన ప్రతి ఒక్కరినీ గుర్తించి కొత్త జాబితాను సిద్ధం చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో బిఎల్వోలు అప్రమత్తంగా ఉండి, ఓట్ల జతపరచడం, సవరణల ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలన్నారు. తహసిల్దార్ ధారావత్ లాలు నాయక్ మాట్లాడుతూ, ఓటరు జాబితాలో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అర్హులైన కొత్త ఓటర్ల నమోదుపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. అనంతరం ట్రైనర్ రమేష్ బిఎల్వోలకు సాంకేతిక అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు, వివిధ గ్రామాల బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు...



# వైద్య ఖర్చులకు రూ.2.50 లక్షల ఎల్ఓసీ అందజేత

**భూదాన్ పోచంపల్లి , మార్చి 24(జనం సాక్షి ):**

మండల పరిధిలోని పెద్దగూడెం గ్రామానికి చెందిన కాసుల నర్సింహ భార్య అనసూయకు వైద్య ఖర్చుల నిమిత్తం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో రూ.2,50,000 ఎల్ఓసీ ను నర్సింహ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ పక్కిరు మల్లా రెడ్డి, సర్పంచ్ పక్కిరు లత నర్సి రెడ్డి, గట్టు రాంరెడ్డి, మన్నే ప్రభాకర్ రెడ్డి, ఏలూరు బాల్ రెడ్డి, 4వ వార్డు సభ్యుడు కాసుల మల్లేష్ గౌడ్ పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

**గుర్తు తెలియని వాహనం ఢీకొని నిమ్మ నాగయ్య మృతి**

మాడుగులపల్లి నుండి మిర్యాలగూడ వైపు కాలినడకన వెళు తున్నారు ఈనది సొంత ఊరు గుర్రప్పగూడెం గ్రామం ఈ క్రమంలో కుక్కడం సాల్వెంట్ మిల్లు వద్దకు చేరుకోగానే, మిర్యాలగూడ వైపు వెళ్తున్న ఒక గుర్తు తెలియని వాహనం అతడిని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నాగయ్య అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు.మృతునికి భార్య నాగమణి, ఒక కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ప్రమాదానికి కారణమైన వాహనాన్ని గుర్తించేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు.





# రాష్ట్ర ప్రభుత్వం తెలుగు పద్య నాటకాలను ప్రోత్సహించాలి

**తెలుగు నాటక సమాజాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గిలకత్తుల పుల్లయ్య, గుండు వెంకటేశ్వర్లు**

**పెన్ పహాడ్ మార్చి 24 (జనంసాక్షి) :**

రాష్ట్ర ప్రభుత్వం తెలుగు పద్య నాటకాలను ప్రోత్సహించాలని నాటక సమాజాల సమాఖ్య జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గిలకత్తుల పుల్లయ్య, గుండు వెంకటేశ్వర్లు అన్నారు. సూర్యాపేట జిల్లా పెన్ పహాడ్ మండలం పొట్లపహాడ్ గ్రామంలో సోమవారం రాత్రి సీతారామాంజనేయ స్వామి కళాకారులచే తడకమళ్ళ రామచంద్రరావు రచించిన "దమయంతి స్వయంవరం" నాటకమును ప్రదర్శించిన ఈ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు.తెలుగు పద్య నాటకాలు అంతరించిపోకుండా నేటి కాలపు యువతీ యువకులను ప్రోత్సహించి, అట్టి కళలకు జీవం పోసే విధంగా పాలకులు తోడ్పడాలని కోరారు.అంతరించిపోతున్న కళలను మళ్లీ ముందుకు తీసుకురావాలనే సంకల్పంతో ఆనాటి సీనియర్ కళాకారులు నేటి యువతీ యువకులను, బాల బాలికలను ప్రోత్సహిస్తూ చాలా రోజులు శ్రమించి ఇలాంటి పద్య నాటకాలు నేర్పించి ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు. దీనికి తోడుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలుకూడా సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా కళాకారులను ప్రోత్సహిస్తూ శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో నాటక సమాజాల సమైక్య మాజీ జిల్లా అధ్యక్షుడు కంబాలపల్లి శ్రీనివాస్ దమయంతి స్వయం వరం నాటకం సంగీత దర్శకుడు బాసంపల్లి యాదగిరి, జిల్లా బాల భవన్ సూపరిండెంట్ బండి రాధాకృష్ణారెడ్డి, దమయంతి స్వయంవరం నాటకంలో నటించిన పాత్రధారులు ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల వెంకన్న, సీనియర్ జర్నలిస్టు ధనియాకుల వెంకటేశ్వర్లు, చల్లా సత్యనారాయణ రెడ్డి బెల్లంకొండ యాదగిరి, బాసంపల్లి జగదీష్, ఏలే నారాయణ, ధనియాకుల సత్యనారాయణ, రాగి భాస్కరాచారి, దాచేపల్లి లక్ష్మి, సూపర్ణ దేవి కుండమల్ల నాగలక్ష్మి, గుత్తికొండ సుదర్శన్ రెడ్డి, నారాయణ సత్యనారాయణ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, పద్మావతి, రఘునాథమ్మ, గోధుమల ఈశ్వరమ్మ, చల్లా సంచాక్షరి, చెరుకు కృష్ణయ్య, చల్లా ప్రసీద, నెమ్మని సాంబయ్య, గురులింగాచారి, నరసింహాచారి, ప్రేక్షకులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.



# ఇంటి పన్ను భారాలు తగ్గించకపోతే ఆందోళన తీవ్రతరం

## సీపీఎం ఆధ్వర్యంలో ఖమ్మం కార్పొరేషన్ ఆఫీస్ ముందు భారీ ధర్నా




**ఖమ్మం, (జనంసాక్షి) :**

ఖమ్మం నగర ప్రజలపై వేస్తున్న ఇంటి పన్ను ఆర్థిక భారాలను వెంటనే తగ్గించకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని సీపీఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు హెచ్చరించారు. సీపీఎం పార్టీ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయం ముందు మంగళవారం భారీ ధర్నా పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దొంగల తిరుపతిరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ అనంత్ ప్రయివేటు లిమిటెడ్ అనే సంస్థకు ఆస్తి పన్నులు వేసే అధికారం కట్టబెట్టడం వెనుక మతలబు ఏమిటో ఖమ్మం నగర ప్రజలకు కమిషనర్, మేయర్ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆ సంస్థ ఆధ్వర్యంలో వేస్తున్న ఆస్తి పన్నులపై అనేక అవకతవకలు జరిగే అవకాశం ఉంది అని వెంటనే గత పాలసీ ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. మరోవైపు ఇంటి పన్నులపై పాత ఊ ఉత్తర్వులను పక్కన బెట్టి మరీ క్రమబద్ధీకరణ పేరుతో ఎడాపెడా నగర ప్రజలపై ఇంటి పన్నులు వేసి వసూలు చేస్తున్నారు అని ఆరోపించారు. ప్రస్తుతం వస్తున్న ఇంటి టాక్స్ బిల్లులు చూసి సామాన్య, మధ్యతరగతి ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు అని ఆందోళన వ్యక్తం చేశారు. పన్నులు వేసే విధానాన్ని పలు సర్కిల్ గా విభజన చేసి మరీ టాక్స్ లు వేయడం అనాలోచిత నిర్ణయం అని దుయ్యబట్టారు. పన్నులపై వడ్డీ పేరుతో మరింతగా అపరాధ రుసుం వేయడాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. పైగా ఈ సంవత్సరం ఏప్రిల్ ఫస్ట్ నుంచి మరింత ఇంటి పన్నులు పెరుగుతాయి అని మీడియా వస్తున్న వార్తలపై అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు సంస్కరణలకు ఆమోదం తెలిపి క్రమక్రమంగా ప్రజలపై వివిధ రూపాల్లో ఆర్థిక భారాలు వేసే పనిలో పడింది అని ఆరోపించారు. చెత్త పన్ను, నీళ్ళ పన్ను, ఇంటి పన్ను ఇలా భారాలు వేయడం ప్రయివేటీకరణ లో భాగమే అని విమర్శించారు. తక్షణమే ఖమ్మం కార్పొరేషన్ అధికారులు, కమిషనర్, మేయర్, మంత్రి ఈ విషయంలో జోక్యం చేసుకొని నగర ప్రజలకు ఇంటి పన్నుల భారాలు నుంచి విముక్తి చేయాలని డిమాండ్ చేశారు. రాబోయే కాలంలో ఈ సమస్యపై ప్రభుత్వం స్పందించకపోతే నగర ప్రజలను సమీకరించి ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం డిప్యూటీ కమిషనర్ కె శ్రీనివాసురావు, అసిస్టెంట్ కమిషనర్ అనిల్ కుమార్ ధర్నా వద్దకు వచ్చి వినతిపత్రం తీసుకున్నారు. వారు మాట్లాడుతూ పై అధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళి సమస్య పరిష్కారం కోసం తమ ప్రయత్నం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, టి విష్ణు, ఓం జబ్బార్, భుక్యా శ్రీనువాసురావు, ఎస్ మీరా సాహెబ్, ఎస్ నవీన్ రెడ్డి, పి రమ్య , ఎస్ నాగులు మీరా , బోడపట్ల సుదర్శన్, ఉపేంద్ర, వజేనేపల్లి శ్రీనువాసురావు, పి నాగసులోచన, కార్పొరేటర్లు యర్రా గోపి, ఎల్లంపల్లి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.




# ఫీజు రీయింబర్స్మెంట్ కోసం పిడిఎస్యు ఆందోళన

**ఖమ్మం, మార్చి 24 (జనంసాక్షి):**

ఫీజు రీయింబర్స్మెంట్, పెండింగ్ స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ పిడిఎస్యు ఖమ్మం జిల్లా కమిటీ ఆందోళనకు సిద్ధమైంది. ఈనెల 25న జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు, 26న విద్యాసంస్థల బంద్ నిర్వహించాలని విద్యార్థులకు పిలుపునిచ్చింది. సిపిఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు గోకినపల్లి మస్తాన్ మాట్లాడారు. రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి కేవలం 8.7 శాతం మాత్రమే కేటాయించడం తీవ్ర నిరాశ కలిగించిందన్నారు. పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్లు విడుదల చేయకపోవడం వల్ల పేద విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థలు ఫీజులు చెల్లించలేదని సర్టిఫికెట్లు ఇవ్వకుండా విద్యార్థులను వేధిస్తున్నాయని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే బకాయిలు విడుదల చేయడంతో పాటు విద్యారంగానికి కనీసం 20 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. డిమాండ్లు నెరవేర్చకపోతే జిల్లాలోని మంత్రుల ఇళ్ల ముట్టడికి దిగుతామని హెచ్చరించారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు బంద్కు సహకరించాలని కోరారు. సమావేశంలో జిల్లా కోశాధికారి రాము, కమిటీ సభ్యులు విశ్వంత్, సంతోష్, వేణు, శ్రీకాంత్, దుర్గా, కార్తీక్, వంశి తదితరులు పాల్గొన్నారు.





# రక్షక భటులకు ధ్యాన శిక్షణ

- ఒత్తిడిని దూరం చేసే ధ్యానం నిత్యం చేయాలి - బాలకృష్ణ
- మానసిక ప్రశాంతతకు ధ్యానం ఎంతో మేలు

**మణుగూరు మార్చి 24 (జనంసాక్షి):**

సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణ, చట్టాల అమలు ప్రజల రక్షణలో పోలీసుల పాత్ర ఎంతో పవిత్రమైనదని హార్ట్ ఫుల్ నెస్ డిస్ట్రిక్ కో ఆర్డినేటర్, ట్రైనర్ బి. బాలకృష్ణ పేర్కొన్నారు. మంగళవారం మణుగూరు ఇల్లందు క్లబ్ లో జనం సాక్షి దినపత్రిక ఆధ్వర్యంలో మూడు రోజుల ధ్యాన శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ.... ప్రజల రక్షణ సమాజ స్థాపన నిరంతరం విధి నిర్వహణలో రాత్రి పగలు పని చేస్తూ ఎంతో మానసిక ఒత్తిడి లోనవుతూ, సమస్యల పరిష్కార మార్గంలో ఎన్నో రకాల ఆందోళనకు గురవుతూ కడుపు నిండా భోజనం కంటి నిండా నిద్ర లేక అనారోగ్య సమస్యలు తలెత్తి మానసిక ప్రశాంతతను కోల్పోతారు. సమాజం కోసం ఎంతో సేవ చేస్తున్న పోలీసులకు ధ్యానం వల్ల అన్ని సమస్యలను పరిష్కరించవచ్చని అన్నారు. మానసిక ప్రశాంతత ను ఎలా తీసుకోవాలో గత మూడు రోజుల నుంచి ధ్యాన శిక్షణ లో తర్ఫీదు ఇచ్చారు.ఆవేశం వల్ల ఆలోచన రాదు ఆలోచన తో పని చేస్తే తప్పు జరగదు. పరిష్కార కానీ ఎన్నో సమస్యల వల్ల ఒత్తిడికి గురవుతాం ఆ ఒత్తిడిని జయించే ఏకైక మార్గం ధ్యానం అది మనం సాధన చేస్తే ఆనందంగా ఆరోగ్యంగా జీవిస్తామని తెలిపారు... ధ్యాన కార్యక్రమంలో మణుగూరు డిఎస్పి వంగ రవీందర్ రెడ్డి సిఐ నాగబాబు, వెంకటేశ్వర్లు అశోక్ రెడ్డి, ఎస్సైలు పోలీస్ సిబ్బంది, యోగ శిక్షకులు రాజశ్రీ నరసింహారావు నాగార్జున, సంధ్య,కల్పన, కనక లక్ష్మి, సింగరేణి ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# మత్తుపదార్థాలు మానవాళికే ముప్పు :డిఎస్పి శివ న్నాయుడు



**కూసుమంచి, మార్చి 24 (జనంసాక్షి)**

మత్తు పదార్థాలు మానవ మానగడకే ప్రమాదకారిగా మారాయని వాటి వలన సమాజం భవిష్యత్ పరిస్థితి ప్రశ్నర్థకంగా మారుతుందని ఈగల్ ఫోర్స్ డిఎస్పి శివ న్నాయుడు అన్నారు మంగళవారం రోజున మండలంలోని నాయకన్ గూడెం ప్రభుత్వ పాఠశాల యందు జరిగిన యాంటీ డ్రగ్స్ అవగాహన కార్యక్రమం స్థానిక పోలీసులు, ఈగల్ ఫోర్స్ మరియు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన మండల అభివృద్ధి అధికారి రాజారావు మాట్లాడుతూ పిల్లల పెంపకంలో తల్లిదండ్రుల పాత్ర ప్రధానమైనదని తల్లిదండ్రులు వారి పిల్లలను నిరంతరం గమనిస్తూ సున్నితమైన సూచనలు చేస్తూ వారి ఎదుగుదలకు దోహదపడాలని ఆయన కోరారు. ఇదే కార్యక్రమంలో పాల్గొన్న ఎక్సైజ్ సిఐ మాట్లాడుతూ పిల్లలు మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా జాగ్రత్తగా ఉండాలని మత్తు పదార్థాలకు అలవాటు అయితే భవిష్యత్ పనికిరాకుండా పోతుందని ఆమె తెలిపారు అనంతరం ఇదే సమావేశానికి ప్రత్యేక అధికారిగా వచ్చిన ఈగల్ ఫోర్స్ డి.ఎస్.పి శివన్నాయుడు మాట్లాడుతూ పిల్లలు సరియైన మార్గంలో పెరగాలంటే తల్లిదండ్రుల పాత్ర ప్రధానమైనదని పిల్లలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పొరపాటున కూడా స్నేహితుల నుండి సరదాగా కూడా మత్తు పదార్థాలకు అలవాటు పడకూడదని అలా అలవాటు పడితే వారి కుటుంబం ఆర్థిక ఇబ్బందులు కాకుండా సమాజంలో నవ్వుల పాలు కావాల్సి వస్తుందని అలా జరగకుండా ఉండాలంటే యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎవరైనా మత్తు పదార్థాలు అమ్మిన లేదా వాడినా 1908 కి ఫోన్ చేయాలని అమ్మినవారికి చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోబడతాయని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కంచరి,సైదమ్మ, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కంచర్ల సుధీర్ రెడ్డి , స్థానిక గ్రామ ఉప సర్పంచ్ మారోజు భీష్మాచారి, కూసుమంచి టౌనా ఎస్సైలు నాగరాజు, దివ్యశ్రీ, మండల విద్యాధికారి, స్థానిక పాఠశాల ప్రధాన అధ్యాపకుడు నాయకన్ గూడెం మాజీ సర్పంచ్ కంచర్ల వీరారెడ్డి, స్థానిక మాజీ మండల పరిషత్ సభ్యులు కొమురవెల్లి ఆలింగా గోవిందరెడ్డి, మహమ్మద్ జహంగీర్ షరీఫ్, సింగం దామోదర్, స్థానిక గ్రామ వార్డు మెంబర్లు చిలకబత్తిని రమాదేవి, జంపాల విజయ, పాకాల పాటి లక్ష్మీనరసమ్మ గ్రామ పెద్దలు మరియు యువత విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాలకు అదనపు తరగతి, వాష్రూమ్ ఏర్పాటు

**బూర్గంపహాడ్ మార్చి 24 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల కేంద్రంలో గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలకు హైదరాబాద్ కు చెందిన వెరిస్క్ అనలిటిక్స్ కంపెనీ సంస్థ ఆర్థిక సహకారం సమరిటన్స్ ఫర్ ద నేషన్ సంస్థ ఆధ్వర్యంలో ఫౌండర్ రామ్ కుమార్ రూ.3.50 కోట్లతో అదనపు తరగతి గది, వాష్రూమ్ నిర్మాణాన్ని చేపట్టి మంగళవారం విద్యార్థుల సౌకర్యార్థం అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ ఫౌండర్ రామ్ కుమార్ లాంఛనంగా ఈ నిర్మాణాలను ప్రారంభించి సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో గిరిజన విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించడం తమ సంస్థ సమాజ బాధ్యతగా పేర్కొన్నారు. తాము చేపట్టే సేవా కార్యక్రమాలు విద్యార్థుల భవిష్యత్ కు దోహదపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ గిరిజన పాఠశాల హెచ్ఎం మోహన్ లాల్, ఉపాధ్యాయ బృందంతో పాటు విద్యార్థులు, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.



# దశాబ్దం తర్వాత గిరిజన గ్రామాల్లో కలెక్టర్ చంద్ర శేఖర్ పర్యటన

## భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా కీలక నిర్ణయాలు

**నల్లగొండ ప్రతినిధి,జనంసాక్షి:** దశాబ్దం తర్వాత మారుమూల గిరిజన ప్రాంతాలైన చందంపేట మండలం పొగిళ్ల, కంబాలపల్లి గ్రామాలను జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ సందర్శించి, ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు ప్రారంభించారు. దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి, జిల్లా అధికారులతో కలిసి మంగళవారం గ్రామాల్లో పర్యటించిన ఆయన, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. పొగిళ్ల గ్రామంలో సర్వే నెంబర్ 2లో సుమారు1056 ఎకరాల భూమికి సంబంధించిన రికార్డుల్లో లోపాల వల్ల రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గుర్తించారు. 2023లో ఎల్‌ఆర్‌యూపీ అమలు సమయంలో కొంతమందికి పట్టాలు రాకపోవడం, మరికొందరికి అదనపు భూమి నమోదు కావడం వంటి సమస్యలు ఉద్భవించాయని తెలిపారు. ఈ సమస్యల పరిష్కారానికి కంబాలపల్లిలో మోకా సర్వే పూర్తి అయిన వెంటనే, ఏప్రిల్ 15 నుంచి పొగిళ్లలో ప్రత్యేక సర్వే బృందాలతో సర్వే చేపడతామని ప్రకటించారు.సర్వే అనంతరం గ్రామ పంచాయతీ నోటీస్ బోర్డులో జాబితాలు ప్రదర్శించి, అభ్యంతరాలు స్వీకరించి, పరిశీలన తర్వాత అర్హులైన రైతులకు 'భూ భారతి' ద్వారా పట్టాలు జారీ చేస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతులు సర్వేకు పూర్తిగా సహకరించాలని కోరారు.గ్రామ పర్యటనలో భాగంగా కలెక్టర్ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థులతో మాట్లాడారు. మధ్యాహ్న భోజనం, తాగునీరు, కిచెన్, తరగతి గదుల పరిస్థితిని పరిశీలించి, అసంపూర్తి పనులను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా అంచనాలు రూపొందించి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులు యూనిఫామ్ ధరించడం, చదువుపై దృష్టి పెట్టడం, ఉపాధ్యాయులు రెగ్యులర్‌గా హాజరు కావాలని సూచించారు.అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి, హాజరు రిజిస్టర్, పోషకాహారం పంపిణీపై ఆరా తీశారు. ఫ్యాన్లు, లైట్లు ఏర్పాటు చేయాలని జిల్లా సంక్షేమ అధికారికి ఆదేశించారు. పల్లె దవఖానలో వైద్య సేవలపై సమీక్షించి, హెల్త్ వర్కర్లు నిరంతరం సేవలు అందించాలని సూచించారు.గ్రామస్తులు రహదారి మరమ్మతులు, సబ్‌స్టేషన్ పనులు, గ్రామ సమాఖ్య భవనం నిర్మాణం, ఫారెస్ట్ భూముల సమస్యల పరిష్కారం కోరగా, వాటిపై తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. మహిళలు స్వయం ఉపాధి కోసం ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలని సూచించారు.తదుపరి కంబాలపల్లి రైతు వేదికలో రైతులతో సమావేశమై సర్వే నంబర్లు





50, 37కు సంబంధించిన భూ సమస్యలను పరిష్కరించేందుకు మోకా సర్వే చేపడుతున్నామని తెలిపారు. అనంతరం మిగతా సర్వే నంబర్ల సమస్యలను కూడా దశలవారీగా పరిష్కరిస్తామని చెప్పారు. ఫారెస్ట్ భూముల్లో సాగు చేస్తున్న రైతులకు ఇందిర జలప్రభ పథకం కింద బోర్లు, సోలార్ విద్యుత్ సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.ఈ పర్యటనలో డిపిఓ శంకర్ నాయక్, డీఈఓ బిక్షపతి, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి తదితర అధికారులు పాల్గొన్నారు.



# సీసీ రోడ్ల నిర్మాణ శంకుస్థాపన : గుగులోతు లక్పతి

**గరిడేపల్లి, మార్చి 24 (జనం సాక్షి):** గరిడేపల్లి మండలంలోని శీతల తండా గ్రామపంచాయతీ సోమలతండా గ్రామంలో సిసి రోడ్లు నిర్మాణానికి శంకుస్థాపన మాజీ జెడ్పిటిసి బచ్చలకూరి మట్టయ్య , శితలతండా గ్రామ సర్పంచ్ గుగులోతు లక్పతి నాయక్ కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచ్ మాట్లాడుతూ అభివృద్ధి ప్రదాత కెప్టెన్ ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో గ్రామాన్ని మరిన్ని నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేయిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఉప సర్పంచ్ శౌరీ, వార్డ్ మెంబర్లు హుస్సేన్ ,నీలావతి , కృష్ణ, గ్రామ శాఖ అధ్యక్షుడు గుగులోతు వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుగులోతు మిట్యా నాయక్, గుగులోతు నాగరాజు నాయక్, బచ్చలకూరి కృష్ణ ప్రసాద్, గుగులోతు బాబు నాయక్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గడ్డిపల్లి మోడల్ స్కూల్లో హిమోగ్లోబిన్ పరీక్షలు



**గరిడేపల్లి, మార్చి 24 (జనం సాక్షి):** గడ్డిపల్లి మోడల్ స్కూల్ ప్రజాపాలన లో భాగంగా మంగళవారం ఆర్ బి ఎస్ కే డా.ఆరీఫ్ , డా.ధర్మతేజ ఆధ్వర్యంలో విద్యార్థులకు హిమోగ్లోబిన్ రక్త పరీక్షలు చేసి హిమొగ్లోబిన్ తక్కువగా ఉన్న విద్యార్థులకు ఉచితంగా మందులు ఇచ్చినారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ డాక్టర్. జె. ప్రసన్న కుమారి మాట్లాడుతూ మంచి ఆహారం తీసుకోని క్రమం తప్పకుండా వ్యాయామం చేయాటం, ఆరోగ్యాన్ని సంరక్షించడం మన బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ బి ఎస్ కే సిబ్బంది వి. నాగరాజు పి. వరలక్ష్మి, ఉపాధ్యాయులు శైలజ, విష్ణువర్ధన్,డా. కందుల శివకృష్ణ, చిన్న బాలయ్య, దామ్లా, శాంతి ప్రియ, మల్లికార్జున రెడ్డి అక్బర్,సంధ్య, రమేష్,వెంకయ్య ప్రమీల విద్యార్థులు పాల్గొన్నారు.

# గుర్రంపోడ్‌లో 108 అంబులెన్స్ ఆకస్మిక తనిఖీ..

## పరికరాల పనితీరుపై అధికారి సంతృప్తి"

**గుర్రంపోడు: మార్చి 24 (జనంసాక్షి)** ఆపదలో ఉన్నవారికి, అత్యవసర సమయాల్లో ప్రాణాలను కాపాడేందుకు 108 అంబులెన్స్ సేవలు ఎంతో కీలకమని రాష్ట్ర క్వాలిటీ ఆడిట్ అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం గుర్రంపోడ్ మండల కేంద్రంలోని 108 అంబులెన్స్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అంబులెన్స్‌లోని వైద్య పరికరాల పనితీరును, అత్యవసర మందుల నిల్వలను మరియు సంబంధిత రికార్డులను ఆయన నిశితంగా పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజల ప్రాణాలకు భరోసా కల్పించే ఏకైక వాహనం 108 అని, దీనిని నిత్యం అన్ని రకాల సౌకర్యాలతో అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. వాహనంలోని ప్రతి పరికరం ఎప్పటికప్పుడు సక్రమంగా పనిచేసేలా సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అంబులెన్స్ నిర్వహణ మరియు సిబ్బంది పనితీరుపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ తనిఖీ కార్యక్రమంలో నల్గొండ ఈఎంఈ (ఈఎంఈ) ప్రదీప్, సిబ్బంది వెలుగు సత్యనారాయణ, కావలి శివాజీ తదితరులు పాల్గొన్నారు.






# మనందరి పంతం.. టీబీ అంతం..

## ఆరోగ్య బోధకుడు గోపాల్

**రామన్నపేట, మార్చి 24 (జనంసాక్షి):** మనందరి పంతం.. టీబి అంతం చేయడమేనని మునిపంపుల ఆరోగ్య కేంద్రం ఆరోగ్య బోధకుడు గోపాల్ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో (బాలుర) జాతీయ క్షయ వ్యాధి దినోత్సవ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ అశ్విని కుమార్ ఆధ్వర్యంలో హెచ్ ఇ ఓ గోపాల్ విద్యార్థులకు టీబి పై అవగాహన కల్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు వారాలకు పైగా దగ్గు లక్షణాలు ఉంటే క్షయ వ్యాధిగా అనుమానించాలన్నారు. టీబి బ్యాక్టీరియా సాధారణంగా దగ్గు, తుమ్ముల సమయంలో గాల్లోకి విడుదలయ్యే చిన్న బిందువుల ద్వారా ఒకరి నుండి మరొకరికి వ్యాపిస్తుందన్నారు. టీవీ వ్యాధి ఉన్న వ్యక్తి దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు, మాట్లాడినప్పుడు ఇతరులకు సోకుతుందని అన్నారు. టీబి లక్షణాలు ఉన్నవాళ్లు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేసుకొని తగిన మందులు వాడాలని సూచించారు.ఈ కార్యక్రమం లో ఏఎన్ఎం మంజుల,హెడ్ మాస్టర్ శేషచారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# స్వయం సహాయక సంఘాల మహిళలకు న్యాయం చేయాలి

## మున్సిపల్ కార్యాలయం ఎదుట బీజేపీ నిరసన

**భువనగిరి టౌన్, మార్చి 24 (జనంసాక్షి):** స్వయం సహాయక సంఘాల మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద బాధిత మహిళలతో కలిసి నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు రత్నపురం బలరాం మాట్లాడుతూ, స్వయం సహాయక సంఘాల మహిళలకు అందాల్సిన ఆర్థిక సాయం, రుణ సౌకర్యాలు, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు సకాలంలో అందకపోవడం స్థానిక అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. ఈ కారణంగా మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణమే ఈ అన్యాయాలకు ముగింపు పలికి, సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహిళలకు రావాల్సిన అన్ని ప్రయోజనాలను వెంటనే అందజేసి, బాధ్యులపై చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. లేనిపక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు.ఈ నిరసన కార్యక్రమంలో పాదారాజు ఉమాశంకర్ రావు, జిల్లా కార్యదర్శులు మేడి కోటేష్, వైజయంతి, కౌన్సిలర్లు వంగెటి సుచరిత, బండారు స్వర్ణలత, తుమ్మల యాస్మిన్ నగేష్, మాజీ కౌన్సిలర్లు నల్లమాస సుమ వెంకటేష్, జనగాం కవిత, పట్టణ ప్రధాన కార్యదర్శులు రాళ్లబండి కృష్ణచారి, ఉడుత భాస్కర్, మంగు నర్సింహా, పట్టణ ఉపాధ్యక్షుడు యట వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# వైద్య శిబిరాన్ని సద్వినియోగం చూసుకోవాలి..డాక్టర్ శ్రీ దేవి

**చింతపల్లి, మార్చి 24(జనంసాక్షి):** ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగంచేసుకోవాలని మండల వైద్యాధికారి డాక్టర్ శ్రీ దేవి అన్నారు. 'ప్రజాపాలన– ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, మండల వైద్యాధికారి శ్రీ దేవి ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా వైద్య శిబిరంలో స్పెషలిస్ట్ వైద్యులచే మెగా హెల్త్ క్యాంపు నిర్వహించబడును ,ఈ క్యాంపు లో జనరల్ ఫిజీషియన్ , ఆర్థోపెడిక్ , పిడియాట్రిక్ ,డెంటల్ , గైనకాలజిస్ట్ , కంటి వైద్యులచే ట్రీట్మెంట్ , సలహాలు ,రక్త పరీక్షలు చేయబడును ,కావున మండల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగ మండల వైద్యాధికారి డా.శ్రీదేవి తెలిపారు .





## అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ బిల్లు న్యాయవాదులకు ఓ భద్రత

### లీగల్ సెల్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన న్యాయవాదులు

**కనగల్లు, మార్చి 24 (జనంసాక్షి)**

తెలంగాణ న్యాయవాదులకు (అడ్వకేట్) ప్రొటెక్షన్ యాక్ట్ బిల్లు న్యాయవాదుల వృత్తి భద్రతకు సూచికని నల్లగొండ జిల్లా కోర్టు ప్రభుత్వ న్యాయవాది, లీగల్ సెల్ కన్వీనర్ నాంపల్లి నరసింహ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూమొన్న జరిగిన శాసనసభ బడ్జెట్ సమావేశంలో న్యాయవాదులకు ప్రత్యేక బడ్జెట్లు ప్రవేశపెట్టి అందులో న్యాయవాద వృత్తులపై పలు సూచనలు చేసిన ప్రభుత్వానికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. గతంలో న్యాయవాదుల వృత్తిపై ఏ ప్రభుత్వం చేయని సాహసోపేత నిర్ణయాన్ని రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం తీసుకోవడం అభినందినీయమన్నారు. ఈ బిల్లు న్యాయవాదులకు భవిష్యత్తులో ఓ మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. బిల్లుకు సహకరించిన డిప్యూటీ సీఎం బట్టి విక్ర,మార్క, జిల్లా మంత్రులు ఉత్తమ కుమర్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి లతోపాటు సహచర మంత్రులకు, శాసనసభ్యులకు జిల్లా న్యాయవాదుల పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లా కోర్టు న్యాయ వాదులు ముఖ్యమంత్రి, జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఆయన వెంట కాంగ్రెస్ టౌన్ మహిళా అధ్యక్షురాలు న్యాయవాది నాంపల్లి భాగ్య . ప్రముఖ న్యాయవాదులుఉన్నారు.

## యశోద హాస్పిటల్స్ ఆధ్వర్యములో మెగా ఉచిత వైద్య శిబిరం

### మాతృదేవోభవ చారిటబుల్ సొసైటీ గ్రామ ప్రజల నుండి విశేష స్పందన

**గరిడేపల్లి, మార్చి 24 (జనంసాక్షి):**

మాతృదేవోభవ చారిటబుల్ సొసైటీ హైదరాబాద్ కు చెందిన యశోద హాస్పిటల్స్ సంయుక్త ఆధ్వర్యంలో గరిడేపల్లి మండలంలోని కీతవారిగూడెం గ్రామంలో శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి వారి దేవాలయ ప్రాంగణంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ శిబిరంలో సుమారు మూడు వందల మందికి పైగా ప్రజలు ఉచిత వైద్య సేవలు పొందారు. ప్రత్యేకంగా అధిక ఖర్చుతో నిర్వహించాల్సిన 2డి ఎకో, ఈసిజి లాంటి పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. మాతృదేవోభవ చారిటబుల్ సొసైటీ కోదాడ అధ్యక్షురాలు పబ్బా గీతాదేవి, కోశాధికారి ఇమ్మడి సతీష్ బాబు మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అనే ధ్యేయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కార్యవర్గ సభ్యులు యశోద వైద్య బృందం స్టాఫ్, ఆలయ అధికారులు సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయం అధ్యక్షులు రాయప్రోలు శ్రీరామయ్యశర్మ, ఉపాధ్యక్షులు బాల్దూరి అంజయ్య ,ప్రధాన కార్యదర్శి గుండు సైదయ్య, కార్యదర్శి రుద్ర వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి కొంగరి శ్రీనివాస్, ముఖ్య సలహాదారులు తొడుపునూరి కృష్ణమూర్తి, సభ్యులు రేఖ సోమయ్య, కీత శ్రీనివాస్, మేళ్లచెరువు రామమూర్తి ,ఓరుగంటి వెంకటరమణ, చింతకాయల శ్రీనివాస్,రావుల రామయ్య ,మాతృదేవోభవ చారిటబుల్ సొసైటీ కోదాడ అధ్యక్షురాలు పబ్బా గీతాదేవి, కార్యదర్శి ఓరుగంటి రమాదేవి, కోశాధికారి ఇమ్మడి సతీష్ బాబు, జాయింట్ సెక్రటరీ తొడుపునూరి మంజుల, ఆంజనేయులు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ వంకాయల స్వాతి, వెంపటి ప్రసాద్, గరినె శ్రీనివాసరావు, చారుగుంట్ల ప్రవీణ, జగిని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.





## ఉత్తమ డాక్టర్ గా అవార్డు వి నరేష్

**గరిడేపల్లి, మార్చి 24 (జనంసాక్షి):**

గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేయుచున్న డాక్టర్ వి నరేష్ కి ఉత్తమ వైద్యసేవలు అందించినందుకు గాను మంగళవారం కలెక్టర్ , డి ఎం హెచ్ ఓ చేతుల మీదుగా ఉత్తమ డాక్టర్ గా అవార్డును అందుకున్నారు.టిబి ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న కొత్తగూడెం గ్రామంలో గత మూడు సంవత్సరాల నుండి ఒక్క టిబి కేసు కూడా నమోదు కాలేదు కావున కొత్తగూడెం గ్రామాన్ని టిబి ఫ్రీ విలేజ్ గా ప్రకటించడం జరిగింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నమోదైన టిబి కేసులకు సకాలంలో మందులు అందజేయడం ఫాలోఅప్స్ చేయించి వారికి పౌష్టికాహారం కిట్లు అందజేశారు. క్షయ వ్యాధిని నయం చేయడం అన్ని విభాగాలలో ఉత్తమ ప్రతిభను ప్రదర్శించినందుకు గాను అన్ని జాతీయ కార్యక్రమాలను సక్రమంగా నిర్వహించినందుకు గాను డాక్టర్ కి ఈ అవార్డును అందజేశారు. కొత్తగూడెం సర్పంచ్ సుధా, కార్యదర్శి కి ప్రశంసా పత్రమును అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు డాక్టర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మార్చి 29 న ధనియాకుల గురువయ్య స్మారక భవననీ నిర్మాణ శంకుస్థాపన

**పెన్ పహాడ్, మార్చి 24 (జనం సాక్షి)**

మార్చి 29 న అమరజీవి కామ్రేడ్ దన్యాకుల గురవయ్య స్మారకార్థం పెన్ పహాడ్ మండల కేంద్రంలో భవన నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, తన జీవితాంతం పేద ప్రజల అభ్యున్నతి కోసం పాటుపడుతూ, ఎర్రజెండా ఎత్తిపెట్టి ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేసిన యోధుడు కామ్రేడ్ ధన్యాకుల గురవయ్య అని అన్నారు. కమ్యూనిస్టు ఉద్యమంలో, ఉమ్మడి నల్లగొండ జిల్లాలో తనదైన ముద్ర వేశాడన్నారు. నిరుపేదలకు ఇండ్లు ఇండ్ల స్థలాలను పంచి, ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూనే, ప్రజాప్రతి నిధులు గా ఎన్నిక కావడంలో తనదైన శైలిలో కృషి చేశాడన్నారు. ఎర్రజెండా ఎదుగుదలను చూసి ఓర్వలేని నరహంతక ముఠా దారి కాచి అత్యంత కిరాతకంగా సూర్యాపేటలో 1999 ఫిబ్రవరి 11న హతమార్చారన్నారు. గురువయ్య అమరుడై, ఏండ్లు గడుస్తున్నా ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచాడు అని అన్నారు. ప్రజా పోరాటాలకు వేదికగా గురువయ్య స్మారకార్థం మండల కేంద్రంలో భవనాన్ని నిర్మిస్తున్నామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, జూలకంటి రంగన్న, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి, జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, పాల్గొంటారని పార్టీ నాయకులు ప్రజాప్రతిని లు అధిక సంఖ్యలో పాల్గొనాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ, మండల కార్యదర్శి గుంజ వెంకటేశ్వర్లు, సిపిఎం సీనియర్ నాయకులు రాణపంగ కృష్ణ తథితరులు పాల్గొన్నారు.



## పూలే అంబేద్కర్ జయంతులకు కులరహిత సమానత్వ సాంస్కృతిక ఉత్సవాలు

### జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలకు సిద్ధం

**భువనగిరి టౌన్, మార్చి 24 (జనంసాక్షి)**

ఏప్రిల్ మాసంలో జరిగే పూలే, అంబేద్కర్ జయంతులను పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా కులరహిత సమానత్వ సాంస్కృతిక ఉత్సవాలను జయప్రదం చేయాలని జిల్లా కమిటీ పిలుపునిచ్చింది. ఈ మేరకు జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దుబ్బ లింగం, అన్నం పట్ల కృష్ణ మాట్లాడారు.రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం దళితుల అభివృద్ధి పేరుతో అధికారంలోకి వచ్చి, ఆచరణలో మాత్రం పూర్తిగా విఫలమైందని వారు విమర్శించారు. గత బడ్జెట్‌లో ఎస్సీ సంక్షేమానికి ?40,232 కోట్లు కేటాయించగా, ప్రస్తుత బడ్జెట్‌లో కేవలం ?11,784 కోట్లకు పరిమితం చేయడం ద్వారా సుమారు 70 శాతం కోత విధించడం తీవ్రమైన అన్యాయమని పేర్కొన్నారు.అలాగే దళితుల అభివృద్ధి పేరుతో ప్రకటించిన చేవెళ్ల డిక్లరేషన్, అంబేద్కర్ ఓవర్సీస్ పథకాలకు ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. పూలే, అంబేద్కర్ జయంతుల సందర్భంగా జిల్లాలోని అన్ని గ్రామాల్లో సామాజిక, ఆర్థిక సమస్యలపై అవగాహన కార్యక్రమాలు, ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు వడ్డేపల్లి యాదగిరి, సహాయ కార్యదర్శి పాపగళ్ల లింగస్వామి, జిల్లా కమిటీ సభ్యులు ఏటెల్లి నరసింహ, వేముల అమరేందర్, కళ్ళేపల్లి అశోక్, రామచందర్, గంగయ్య, సిరిపంగి రాములు, బిక్షపతి, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి వేడుకలు

### యువత భగత్ సింగ్ స్ఫూర్తితో ముందుకు నడవాలి

### జెర్రిపోతుల ధనంజయ

**చండూరు, మార్చి 24 (జనంసాక్షి)**



యువత భగత్ సింగ్ స్ఫూర్తితో ముందుకు నడవాలని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జెర్రిపోతుల ధనంజయ అన్నారు. మంగళవారం చండూరు మండల పరిధిలోని నేర్మట గ్రామంలో భగత్ సింగ్ 95 వ వర్ధంతిని సిఐటియు, సిపిఎం ఆధ్వర్యంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగ ఆయనమాట్లాడుతూ.., యువత భగత్ సింగ్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఉద్యమంకొంతమంది కబంద హస్తాల్లో నలిగిపోతున్న భారతావనికి విముక్తి కలిగించేందుకు యువత నడుం బిగించాలని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. దేశ భవిష్యత్తు యువతరం చేతిలోనే ఉందని,యువత అన్ని రాగంగాల్లోనూ విజయం సాధించే దిశగా పయనించాలన్నారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శిఈరటి వెంకటయ్య, సిపిఎం నాయకులు గుయ్యాని పండు, బల్లెం స్వామి, బురకల యాదమ్మ, బొమ్మరగోని యాదయ్య, గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు నాగిళ్ల లక్ష్మణ్, లక్ష్మయ్య, లక్ష్మమ్మ, కలమ్మ, మల్లయ్య, గ్రామ ప్రజలు ఓర్సు ఎల్లయ్య,బురకల శేఖర్, బొమ్మరగోని రాజు, శ్రీహరి, అలివేలుతదితరులు పాల్గొన్నారు.

## బాలల రక్షణకు ప్రజలందరు భాగస్వాములు కావాలి : రాములు

**నాంపల్లి,మార్చి 24 (జనం సాక్షి)**



సమాజంలో బాలల పై జరుగుతున్న దాడులను అరికట్టడంలో ప్రజలు భాగస్వాములు కావాలని బాలల పరిరక్షణ కమిటీ జిల్లా సభ్యులు రాములు అన్నారు.మంగళ వారం మండల పరిధిలోని దామెర ,నేమిల్లగూడెం గ్రామాలలో పర్యటించి బాలల పరిరక్షణ కమిటీలు వేశారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమిటీకి సర్పంచ్ ఛైర్మెన్ గా ఉంటారు అని, గ్రామాలలో జరుగుతున్న బాల్యవివాహాల వలన అమ్మాయిలకు ఆరోగ్య సమస్యలు వస్తాయని వారి తల్లిదండ్రులకి వివరించి బాల్య వివాహాలు అరికట్టడంలో ఈ కమిటీ సభ్యులు చొరవ చూపాలి, తల్లిదండ్రులు లేని పిల్లల బాధ్యత జిల్లా కమిటీ తీసుకొని వారి,చదువు,బాగోగులు చూసుకుంటుంది అన్నారు పిల్లలను అక్రమంగా దత్తత తీసుకుని ఇబ్బందులకు గురికావొద్దు అని,చట్టపరంగా దత్తత తీసుకోవాలని సూచించారు.బాలలకు ఏమైనా సమస్యలు ఉంటే 1098 నంబర్ కి కాల్ చేసి చెప్పాలని తేలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు ఏరెడ్ల నారాయణరెడ్డి, దామెర శోభా, పంచాయతీ కార్యదర్శి అశోక్ ,శ్రీనివాసరెడ్డి , అంగన్వాడీ సూపర్వైజర్ విజయ, అంగన్వాడీ టీచర్స్ పొలగోని భాగ్యమ్మ,తల్లోజు యాదమ్మ,ఏరెడ్ల విజయ,నక్క కవిత,బలుసుల శంకరమ్మ పాల్గొన్నారు.

# గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలు, అవార్డు రావడం మరింత బాధ్యతను పెంచింది

## అవార్డు గ్రహీత, దాయం ఝాన్సీ రాజిరెడ్డి



**తుంగతుర్తి మార్చి 24 (జనంసాక్షి)**
గ్రామీణ ప్రాంతాల్లో గ్రంథాలయాలు స్థాపించి జ్ఞాన వెలుగులు పంచేందుకు నిరంతరం కృషి చేస్తున్న తుంగతుర్తి మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన దాయం ఝాన్సీ రాజిరెడ్డికి సోమవారం హైదరాబాదులో నీ రవీంద్రభారతిలో విపంచి ఫౌండేషన్ చైర్మన్ అనుమల శ్రీనివాస్ ,తెలంగాణ భాష సంస్కృతి శాఖ సంచాలకులు డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి చేతుల మీదుగా ఉగాది పురస్కారం అవార్డు అందుకున్నారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలని అన్నారు, గ్రామీణ ప్రాంతాల్లో విజ్ఞాన వెలుగులు నింపేందుకు తాను నిరంతరం కృషి చేస్తున్నానాని అన్నారు, గ్రామంలోని గ్రంథాలయం అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నట్లు తెలిపారు, అవార్డు అందుకోవడం వల్ల తనకు సామాజిక బాధ్యత మరింత పెరిగింది అన్నారు, గ్రంథాలయాల ద్వారా విద్యార్థులు యువత చదువుపై ఆసక్తి పెంపొందించు కోవాలన్నారు, భవిష్యత్తులో మరిన్ని గ్రామాల్లో గ్రంథాలయాల ఏర్పాటుకు తన వంతు కృషి చేయనున్నట్లు తెలిపారు , గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువత పోటీ పరీక్షలకు సిద్ధం అగుటకు వివిధ రకాల పోటీ పరీక్షల పుస్తకాలు అందుబాటు లోకి తేనున్నట్లు తెలిపారు ,పుస్తకాల ద్వారా ప్రజల్లో చైతన్యం నింపేందుకు ఇందులో పాఠ కులందరూ చదువుకోవడానికి అన్ని సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు . ప్రస్తుతం తాను ఈ గ్రంథాలయానికి చైర్మన్ గా కొనసాగుతూ వారి ఆశయాలను ముందుకు తీసుకు వెళుతున్నట్లు తెలిపారు, గ్రామీణ ప్రజలకు విద్య, అవగాహన, విజ్ఞానం అందించాలనే సంకల్పంతో గ్రంథాలయం లో విద్యార్థులు, యువతకు అవసరమైన పుస్తకాలు, పోటీ పరీక్షల మెటీరియల్, సామాజిక అంశాలపై అవగాహన కలిగించే గ్రంథాలు అందుబాటులోకి తీసుకు రావడం జరిగిందన్నారు, ముఖ్యంగా గ్రామీణ యువతలో చదువుపై ఆసక్తి పెంచడం, ఉన్నత లక్ష్యాల వైపు దారి చూపించడం ఈ గ్రంథాలయం ముఖ్య లక్ష్యంగా కొనసాగుతోంది అని అన్నారు. భాష సాంస్కృతిక శాఖ వారి సౌజన్యంతో విపంచి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాదు లోని రవీంద్ర భారతీ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శ్రీ పరాభావ నామ ఉగాది పురస్కారాన్ని ప్రముఖుల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమానికి విపంచి ఫౌండేషన్ చైర్మన్ అనుముల శ్రీనివాస్, తెలుగు భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు కవి విమర్శకులు డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి, తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి నా మోజు బాలా చారి, ఉమ్మడి నల్లగొండ జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ గాదె వినోద్ రెడ్డి, విపంచి ఫౌండేషన్ గౌరవ సలహాదారు ఆందోజు నాగభూషణం, సోషల్ డెవలప్మెంట్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గుండ్ల మదన్, కల్లూరి సుజాత ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కల్లూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

**చింతపల్లి, మార్చి 24 (జనంసాక్షి)**
అరెస్టులతో తమ ఉద్యమాన్ని ఆపలేరని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. బీఆర్ఎస్ నాయకులు అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో మంగళవారం చింతపల్లి మండల బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులుమాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి.. కళ్యాణ లక్ష్మి పథకానికి తులం బంగారం ఇవ్వాలి. ఆసరా పెన్షన్లు పెంచాలి. కొత్తవారికి ఆసరా పెన్షన్లు ఇవ్వాలి రైతులందరికీ రైతుబంధు వేయాలి సంపూర్ణంగా రుణమాఫీ చేయాలి. రైతులకు సకాలంలో ఎరువులు విత్తనాలు యూరియా సరఫరా చేయాలి. పేద ప్రజలకు దక్కవలసిన అన్ని సంక్షేమ పథకాలను వెంటనే అమలు చేయాలి చేయని యెడల ఉద్యమాలను ఇంకా తీవ్ర తరం చేస్తాం.. అరెస్టు అయిన వారిలో ఎల్లంకి అశోక్, బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు. మైనార్టీ నాయకులు ఎండి ఖాలేదు, ఎండి జాఫర్ ,మాసని పెద్దయ్య, సిద్దే స్వామి, ఊరే భాస్కర్, ఆదిమల్ల అశోక్,ఉన్నారు..

## జిల్లాస్థాయి ఉత్తమ అవార్డు అందుకున్న డా: రామకృష్ణ



**కనగల్లు, మార్చి 24 (జనంసాక్షి)**
ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా కనగల్ ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ గాదరి రామకృష్ణ జిల్లాస్థాయి ఉత్తమ డాక్టర్ అవార్డు కు ఎంపిక కాగా మంగళవారం డిఎంహెచ్వో డాక్టర్ పుట్ల శ్రీనివాస్, జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి చేతుల మీదుగా అవార్డుతో పాటు ప్రశంస పత్రాన్ని అందజేసి డాక్టర్ రామకృష్ణను అభినందించారు. వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా వర్క్ షాప్ ను జయప్రదం చేయండి: కొండమడుగు నర్సింహ్మా



**భువనగిరి, మార్చి 24 (జనంసాక్షి)**
ఈనెల 30వ తేదీన సుందరయ్య భవన్, భువనగిరిలో నిర్వహిస్తున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్క్ షాప్ ను సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ ఒక ప్రకటన ద్వారా తెలియజేసినారు. వామపక్ష పార్టీలు, వ్యవసాయ కార్మిక సంఘాలు అనేక పోరాటాల ఫలితంగా 2005 సాదించుకున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్రంలోని మోడీ బిజెపి ప్రభుత్వం ఎత్తివేసి విబి – జి రామ్ జి చట్టాన్ని తీసుకొచ్చి కూలీల పొట్టలు కొట్టాలని చూస్తున్నారని విమర్శించారు. ప్రతి బడ్జెట్ లో నిధులు తగ్గిస్తు కొత్త కొత్త జీఓలు తెచ్చి కూలీల సంఖ్య తగ్గిస్తూ చేసిన పనికి వారమారం డబ్బులు ఇవ్వకుండా, పని ప్రదేశాల్లో మౌలిక వసతులు తగ్గిస్తూ చట్టంలో ఉన్న హక్కులను కూడా తొలగించారని విమర్శించారు. ప్రధానంగా ఈ వర్క్ షాప్ లో పాత ఉపాధి హామీని కొనసాగించాలని, నూతన చట్టాన్ని రద్దు చేయాలని, భూ సమస్యలను పరిష్కరించా లని ఏప్రిల్ 1 నుండి మే 15 వరకు గ్రామ గ్రామాన పర్యటనలు చేసి వ్యవసాయ కూలీలను, ఉపాధిహామీ కార్మికులను కదిలించి ఉద్యమాలు చేపట్టడానికి పోరాట కర్తవ్యాలను రూపొందిస్తామని తెలిపారు. ఈ వర్క్ షాప్ కు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి. నాగయ్య, ఆర్. వెంకట్రాములు గార్లు ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని వ్యవసాయ కార్మిక సంఘం మండల, జిల్లా నాయకత్వం అధిక సంఖ్యలో పాల్గొని వర్క్ షాప్ ను జయప్రదం చేయాలని నర్సింహ కోరినారు.



## గుర్రం మార్కండేయకు పద్మశాలి ఉగాది పురస్కారాల సేవా అవార్డు

**నేరేడుచర్ల( జనంసాక్షి) :**
హైదరాబాద్ ఎల్బీనగర్ కేబీఆర్ కన్వెన్షన్ లో జరిగిన పద్మశాలి ఉగాది పురస్కారాల సేవా అవార్డును నేరేడుచర్ల కు చెందిన మాజీ గ్రంథాలయ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,హుజూర్నగర్ నియోజకవర్గ పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షులు గుర్రం మార్కండేయ కి ప్రముఖ సినీ నటులు మాజీ మంత్రివర్యులు బాబు మోహన్ అందజేశారు. హైదరాబాదులో రెండు రోజుల పాటు 21,22 మార్చి 2026 తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ సౌజన్యంతో తెలంగాణ చేనేత ఐక్యవేదిక, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి వ్యాపార సంఘం సంయుక్తంగా నిర్వహించిన పద్మశాలి టెక్స్ టైల్ ఎక్స్ పో 2026 ఉగాది పురస్కారల అవార్డుల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పలు సేవా రంగాలలో కృషి చేసిన వారికి రాష్ట్రస్థాయి అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా గుర్రం మార్కండేయ మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా పద్మశాలి సమాజానికి చేసిన సేవలను గుర్తించి ఈ అవార్డు రావడానికి కృషిచేసిన చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గుర్రం మార్కండేయ కి సూర్యాపేట జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు రాష్ట్ర పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి అప్ప శ్రీనివాసరావు, పద్మశాలి మట్టపల్లి నిత్య అన్నదాన సత్రం అధ్యక్షులు చిన్నం వీరమల్లు, గౌరవాధ్యక్షులు గుర్రం ఆంజనేయులు,కోశాధికారి గోనె అంకయ్య , వర్కింగ్ ప్రెసిడెంట్ పిండిపోలు రామచంద్రయ్య, అంజలిపురం సర్పంచ్ గోలి శ్రీనివాస్ ,మాజీ జెడ్పిటిసి ముషం నరసింహ, సూర్యాపేట జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు చెరుకుపల్లి నరసింహ,నేరేడుచర్ల మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు పిల్లలమర్రి పుల్లారావు, మేళ్లచెరువు మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు మిట్టకోల సాయికుమార్, గరిడేపల్లి మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు శ్రీరాముల సీతారాములు,నేరేడుచర్ల మండల పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి ఎర్రమాద గిరి, దీకొండ లక్ష్మీనారాయణ, బాలేన సైదులు, ఉదారి యాదగిరి,గుంటీ యాదగిరి,నక్క శ్రీనివాస్, శుభాకాంక్షలు తెలిపారు.

## మృతుల కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ ఆర్థిక సహాయం సహాయం



**తుంగతుర్తి మార్చి 24 (జనం సాక్షి)**
తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారు, ఈ మేరకు మంగళవారం మండల పరిధిలోని వెలుగుపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు కుమ్మరి వెంకన్న ఇటీవల మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి మృతుని కుటుంబ సభ్యులకు 10000 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం మండల పరిధిలోని గానుగు బండ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు బత్తుల శివ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందడంతో ఆయన కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య , బిఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగాని రాముల గౌడ్, తడకమళ్ళ రవికుమార్, గోపగాని రమేష్, మల్లెపాక రాములు, గడ్డం సోమేష్ , జలంధర్, గునిగంటి సంతోష్, గుడిపాటి వీరయ్య, యాకూబ్, బొజ్జ సాయి కిరణ్ కొండగడుపుల వెంకటేష్, గోపగాని వెంకన్న, రామనర్సు తదితరులు పాల్గొన్నారు.

# స్మశాన వాటిక కోసం మృతదేహంతో ధర్నా

పెద్దవూర మార్చి 24 (జనంసాక్షి): నల్లగొండ జిల్లా పెద్దవూర మండల కేంద్రంలోని స్మశాన వాటిక కోసం ఆర్యవైశ్యులు మృతదేహంతో రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. మండల కేంద్రానికి చెందిన అత్యం అన్నపూర్ణ అనారోగ్యం కారణంతో మంగళవారం మృతి చెందగా దహన సంస్కారాలు చేయడానికి స్థలం లేకపోవడంతో ఆర్యవైశ్యులు వారి కుటుంబ సభ్యులతో కలిసి హైదరాబాద్ నాగార్జునసాగర్ ప్రధాన రహదారిపై మృతదేహంతో స్మశాన వాటిక ఏర్పాటు చేయాలని, సమస్య తీరేవరకు కలెక్టర్ వచ్చేవరకు ధర్నా విరమించేది లేదని ఆర్యవైశ్యులు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్మశాన వాటికలు అన్ని గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసి మండల కేంద్రంలో లేకపోవడంతో మండల కేంద్రంలో ఉంటున్న ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. పెద్దవూర గ్రామ



ప్రజలు పలుమార్లు గత ప్రభుత్వ ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లిన స్మశాన వాటిక నిర్మించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత సంబంధిత అధికారులు,ప్రజా ప్రతినిధులు ప్రత్యేక చొరవ తీసుకొని వెంటనే స్మశాన వాటిక ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరారు.

# హాలియా మున్సిపాలిటీ బడ్జెట్‌కు ఏకగ్రీవ ఆమోదం






హాలియా, మార్చి 24 జనంసాక్షి: హాలియా మున్సిపాలిటీలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ సమావేశం మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో జరిగింది. మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఉప చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్, వార్డు సభ్యులు, మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కమిషనర్ సభకు 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబం ధించిన సవరించిన అంచనాలు, 2026-27 సంవత్సరానికి ప్రతిపాదిత బడ్జెట్ వివరాలను సమగ్రంగా వివరించారు.గత ఆర్థిక సంవత్సర వివరాల ప్రకారం 2025 ఏప్రిల్ 1 నాటికి మున్సిపాలిటీ నగదు నిల్వ రూ. 292.66 లక్షలు ఉన్నట్లు తెలిపారు. 2025-26 సంవత్సరానికి సవరించిన ఆదాయం రూ. 308.03 లక్షలు కాగా, మొత్తం నిధులు రూ. 600.69 లక్షలు అందుబాటులోకి వచ్చినట్లు పేర్కొన్నారు. అదే కాలంలో వ్యయం కూడా రూ. 308.03 లక్షలుగా ఉండగా, 2026 మార్చి 31 నాటికి రూ. 292.66 లక్షలు నిల్వగా ఉండనున్నట్లు వివరించారు. ఈ విధంగా ఆదాయం-వ్యయాలు సమతుల్యంగా నిర్వహించబడినట్లు తెలిపారు.తదుపరి 2026 ఏప్రిల్ 1 నాటికి ప్రారంభ నగదు నిల్వ రూ. 292.66 లక్షలుగా అంచనా వేశారు. 2026-27 సంవత్సరానికి ప్రతిపాదిత ఆదాయం రూ. 357.03 లక్షలు కాగా, మొత్తం బడ్జెట్ రూ. 649.69 లక్షలుగా రూపొందించారు. వ్యయం కూడా రూ. 357.03 లక్షలుగా ఉండగా, 2027 మార్చి 31 నాటికి రూ. 292.66 లక్షలు నిల్వగా ఉండనున్నట్లు తెలిపారు. అదేవిధంగా 2026-27 సంవత్సరానికి మూలధన ఖాతాలో రూ. 2790. 53 లక్షల ఆదాయం-వ్యయాలు ప్రతిపాదించగా, డిపాజిట్లు, అప్పుల కింద రూ. 48 లక్షలు చూపించారు. ఈ బడ్జెట్‌లో పట్టణ అభివృద్ధి, రహదారులు, కాల్వలు, పారిశుధ్యం, తాగునీటి సరఫరా, పార్కుల అభివృద్ధి, పచ్చదనం, ప్రజా సౌకర్యాల మెరుగుదలకు ప్రాధాన్యం ఇచ్చినట్లు తెలిపారు.పురపాలక సంఘ చట్టం 2019లోని సెక్షన్ 107, 108 ప్రకారం 2025-26 సవరించిన అంచనాలు, 2026-27 బడ్జెట్‌ను సభ ఏకగ్రీవంగా ఆమోదించి ప్రభుత్వానికి పంపాలని తీర్మానించింది.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి లక్ష్యంగా సమగ్ర బడ్జెట్ రూపొందించినట్లు తెలిపారు. ఉప చైర్మన్, వార్డు సభ్యులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి సూచనలు చేయగా, కమిషనర్ సమన్వయంతో అమలు చేస్తామని పేర్కొన్నారు. సమావేశం సానుకూల వాతావరణంలో ముగిసింది.



## ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ

నేరేడుచర్ల( జనంసాక్షి): ఉపాధి హామీ పనులపై 16 వ విడత సామాజిక తనిఖీ, ఓపెన్ పోరం,1 -4 -2024 నుండి 31- 3 -2025 వరకు జరిగిన ఆర్థిక సంవత్సరానికి ఉపాధి హామీ పనుల సంబంధించిన తనిఖీ, నిర్వహించారు.దీనికి గాను మొత్తం 4 కోట్ల18 లక్షల రూపాయలకు సంబంధించిన పని విలువ తనిఖీ చేశారు. ఈ సామాజిక తనిఖీ కార్యక్రమంలో సిఈఓ జడ్పీ సిడి శిరీష,ఏపిడి కోదాడ యామిని, అంబుడ్స్ మెన్ లచ్చిరాంనాయక్, విజిలెన్స్ ఆశ రాణి,ఎంపీడీవో సోమసుందర్ రెడ్డి,ఏపీవో శేఖర్,ఈసీ టీఏలు పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు సర్పంచులు బోడలు దిన్న,బక్కయ్య గూడెం, పెంచికల్ దిన్న ,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవాసవి సేవాసమితి ద్వారా సమాజ సేవలు

సూర్యాపేట (జనంసాక్షి): శ్రీవాసవి సేవాసమితి ద్వారా జిల్లాలో సామాజిక సేవా, ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు శ్రీవాసవి సేవాసమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బచ్చు పురుషోత్తం, కోశాధికారి సోమ ప్రవీణ్ కుమార్ తెలిపారు.మంగళవారం జిల్లా కేంద్రంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ నాయకులు వెంపటి శబరినాథ్ కు శ్రీవాసవి సేవాసమితి సభ్యులుగా నూతన సభ్యత్వంను అందజేసి మాట్లాడారు.గత 9 సంవత్సరాల క్రితం వనపర్తికి చెందిన పూరి సురేష్ శెట్టి స్థాపించిన ఈ సంస్థ అంచెలంచెలుగా ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ఎన్నో సేవలు అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతుందని తెలిపారు.సమాజ సేవలో భాగస్వామ్యం కావాలనుకునే వారు సంఘ సభ్యులుగా చేరవచ్చని తెలిపారు.



## ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి

జె.పృథ్వీరాజ్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి కళ్యాణం



సూర్యాపేట(జనంసాక్షి) : ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మోరిశెట్టి నివేదిత లక్ష్మాది అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని అయ్యప్ప స్వామి వారి దేవాలయంలో షష్టి తిథి మంగళవారం సందర్భంగా టీపీసీసీ ఎన్నికల ప్రచార కమిటీ కో కన్వీనర్ జె.పృథ్వీరాజ్ నాయక్, జె.కృష్ణరాజ్ నాయక్ ఆధ్వర్యంలో జె.బిచ్చు నాయక్, సుభద్ర దంపతులు శ్రీవల్లీదేవసేనా సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించారు.ఈ కళ్యాణ వేడుకలలో వారు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. తమ పార్టీ నాయకులు జె.పృథ్వీరాజ్ నాయక్ ఆధ్వర్యంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి కళ్యాణంను వైభవంగా నిర్వహించడం అభినందనీయం అన్నారు. కర్ణాటక రాష్ట్రంలో సుబ్రహ్మ ణ్యేశ్వర స్వామిని అత్యంత భక్తిశ్రద్ధలతో ఆరాధిస్తారని తెలిపారు. సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆశీస్సు లతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, భూక్య జ్యోతి, కొణతం రాజేష్ రెడ్డి, రాజ్ నాయక్ తండా గ్రామ సర్పంచ్ లూనావత్ శాంతాబాయ్ పాండు నాయక్, పీసీసీ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ చింతమల్ల రమేష్, మాజీ కౌన్సిలర్ జాటోతు లక్ష్మి, నాలుగో వార్డ్ పార్టీ ఇంచార్జ్ వాజిత్ మియా, వినోద్ నాయక్, దేవాలయ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బెలిదే శ్రీనివాస్, ఏలుగూరి రాంబాబు గౌడ్, కోశాధికారి బచ్చు శ్రీనివాస్, శ్రీనివాసరెడ్డి గురుస్వామి, మానసాని రామ్మూర్తి,బిక్కుమల్ల కృష్ణ, దేవాలయ ప్రధాన అర్చకులు రెంటాల సతీష్ శర్మ తంత్రి, వెంకటేశ్వర శర్మ, శంకర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## దిర్శించర్ల గ్రామంలో విలేజ్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ సమావేశం




నేరేడుచర్ల (జనంసాక్షి): మండలంలో దిర్శించర్ల గ్రామ పంచాయతీలో సర్పంచ్ బుర్రి శ్రీను అధ్యక్షతన 99 రోజుల ప్రణాళికలో భాగంగా ( విలేజ్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ) సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా ఐసిపిఎస్ సాయి త్రిలోక్, వంశి హాజరై బాల్య వివాహాల నిర్మూలన,దత్తత గురించి,పిల్లల అక్రమ రవాణా,తల్లిదండ్రులు లేని పిల్లలకి మహిళా సంక్షేమ శాఖ ద్వారా ఎటువంటి లబ్ది చేకూరుతుంది అనే విషయాలను వివరించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ రాజ్యలక్ష్మి , ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్,హెల్త్ డిపార్ట్మెంట్ హరికృష్ణ సాగర్, లీనా విజయ, జానమ్మ, స్వరూప,అంగన్వాడి టీచర్లు ఆమని, చంద్రకళ ,వెంకటరమణ సంఘ బంధం సభ్యులు సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా అండగా ఉంటాం

## ప్రమాదానికి గురైన, అనారోగ్యంతో ఉన్న కార్యకర్తలకు ఆర్థిక సాయం

### పాములపహాడ్ కాంగ్రెస్ గ్రామ శాఖ భరోసా

మాడ్గులపల్లి, మార్చి 24 (జనంసాక్షి): నల్గొండ జిల్లా మాడ్గులపల్లి మండలం పాములపహాడ్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా అండగా ఉంటామని పార్టీ గ్రామ శాఖ స్పష్టం చేసింది. మంగళవారం గ్రామ శాఖ ఆధ్వర్యంలో ప్రమాదానికి గురైన, అనారోగ్యంతో ఉన్న కార్యకర్తలను పరామర్శించి వారికి ఆర్థిక సాయం అందజేశారు.ఇటీవల తాటి చెట్టు మీద నుండి ప్రమాదవశాత్తు జారిపడి గాయపడిన కాంగ్రెస్ కార్యకర్త దొంతగాని అమరేందర్‌ను, అలాగే గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో ఉండి ఆపరేషన్ చేయించుకున్న 4వ వార్డు మెంబర్ అభ్యర్థి కుర్రి రేణుక భర్త కుర్రి గురువయ్యను గ్రామ నాయకులు వారి నివాసాల్లో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా వారికి ధైర్యం చెబుతూ, పార్టీ తరఫున ఆర్థిక సహాయాన్ని అందజేశారు.నిరుపేద కుటుంబానికి చెందిన కార్యకర్త దొంతగాని అమరేందర్‌కు ప్రభుత్వం ద్వారా ఇందిరమ్మ ఇల్లు మంజూరైందని, ఇప్పటికే బేస్‌మెంట్ వరకు బిల్లు కూడా వచ్చినట్లు నాయకులు ఈ సందర్భంగా వెల్లడించారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా



కాపాడుకుంటామని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కునుకుంట్ల అంజయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు సబ్బు హరికృష్ణ రెడ్డి, ఉపసర్పంచ్ మధు, ఉపాధ్యక్షులు మాంద్ర యాదగిరి, ప్రధాన కార్యదర్శి, వార్డు మెంబర్లు, మాజీ సర్పంచులు, సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాంపల్లి పాఠశాలలో యూనిప్యాడ్ల అవశ్యకతపై విద్యార్థినీలకు అవగాహన

నాంపల్లి, మార్చి 24 (జనంసాక్షి): నాంపల్లిలోని పాఠశాలల్లో బాలికా విద్యార్థినులకు యూనిప్యాడ్ (యూనిప్యాడ్) వాడకాన్ని ప్రోత్సహించేందుకు పాజెక్టశక్తి కార్యక్రమం నిర్వహించారు. రోటరీ క్లబ్ సహకారంతో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థినులకు యూనిప్యాడ్ పంపిణీ చేసి, వాటి ఉపయోగాన్ని వివరించారు. రోటరీ క్లబ్ మేనేజర్, ఎస్బిఐ నాంపల్లి మేనేజర్ ఎమ్. నాగరాజు, మండల విద్యాశాఖ పక్షాన మండల విద్యాధికారి కె. మల్లికార్జునరావు కృతజ్ఞతలు తెలిపారు. బాలికల ఆరోగ్యం, ఆర్థిక సహాయం అందించినందుకు రోటరీ క్లబ్, ఆర్ టి యం పద్మశ్రీ ,స్కూల్ మహిళ ప్రతినిధులు శిరీష మృదులా నాన్సీ, రమాదేవి, ఉజ్వల ఉపాధ్యాయురాలు, ప్రధానోపాధ్యాయులు అజయ్ కుమార్ ,రమాదేవి, రాజశేఖర్ లకు ధన్యవాదాలు తెలిపారు. యూనిప్యాడ్ల ఆవశ్యకత, బాలికల ఆరోగ్యం, సర్వైకల్ క్యాన్సర్ వంటి వ్యాధులు రాకుండా ఉండేందుకు యూనిప్యాడ్ల వాడకాన్ని ప్రోత్సహించారు.

# మంజూరి భద్రాద్రి జిల్లాలో, నిర్వహణ ఖమ్మం జిల్లాలో

- మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలను ఖమ్మం కు తరలించడం అన్యాయం
- టేకులపల్లి మండలంలో మాయమైన జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల
- కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించాలి
- సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్



**టేకులపల్లి, మార్చి 24 (జనంసాక్షి):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని టేకులపల్లి మండలంలో నిరుపేద వెనుకబడిన తరగతుల విద్యార్థుల కోసం మంజూరైన మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే ( ఎం జె పి టి బి సి ) గురుకుల పాఠశాలను పక్క భవన నిర్మాణాలు లేవనే సాకుతో గత పది ఏళ్ల నుండి ఖమ్మం జిల్లాలో నిర్వహిస్తూ, పూర్తిగా ఏజెన్సీ ప్రాంతమైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని వెనుకబడిన తరగతుల విద్యార్థులకు తీవ్రమైన అన్యాయానికి గురి చేయడం సరి అయినది కాదని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సేవాలాల్ సేన అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ అన్నారు. మంగళవారం సేవాలాల్ సేన టేకులపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు బానోత్ కిషన్ నాయక్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ టేకులపల్లి మండలంలోని నిరుపేద వెనుకబడిన తరగతుల విద్యార్థుల కోసం మంజూరైన మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే (ఓఏఖుఃఅ) గురుకుల పాఠశాల గడచిన 10 సంవత్సరాలుగా ఖమ్మం జిల్లాలో కొలువుదీరడం వెనుక ఉన్న అంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. 2016-17 విద్యా సంవత్సరంలో టేకులపల్లి మండల కేంద్రంలోనే అట్టహాసంగా ప్రారంభమైన ఈ పాఠశాల కేవలం కొన్ని నెలలకే సౌకర్యాల నెపంతో ఖమ్మం జిల్లాకు తరలించబడింది. నాటి నుంచి నేటి వరకు (2026) అంటే దాదాపు 10 ఏళ్లు గడుస్తున్నా, తిరిగి సొంత మండలానికి తీసుకురావడంలో అధికారుల జాప్యం వెనుక ఉన్న మతలబు ఏమిటి అని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా విడిపోయి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏర్పడి ఏడేళ్లు దాటినా భద్రాద్రి జిల్లాకు కేటాయించిన పాఠశాల పక్క జిల్లాలోనే ఎందుకు కొనసాగుతోందనీ, మన జిల్లా అధికారులకు మన విద్యార్థుల ప్రయోజనాల కంటే పొరుగు జిల్లా ప్రయోజనాలే ముఖ్యమా అని ప్రశ్నించారు. టేకులపల్లి మండల మ్యాప్ లో ఉండాల్సిన పాఠశాల మాయమైందని దీనిపై రెడ్ లైన్ వేసి మరీ వెతకాల్సిన దుస్థితిని ప్రభుత్వం కల్పించిందని సురేష్ నాయక్ ఎద్దేవా చేశారు. 60 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఖమ్మంకు వెళ్లి చదువుకోవడం వల్ల స్థానిక గిరిజన, బిసి విద్యార్థులు మానసిక ఒత్తిడికి లోనవుతున్నారు. స్థానికంగా భవనాలు లేవా? లేక నిర్మించే ఉద్దేశం లేదా? అని ప్రశ్నించారు. పదవ తరగతి బోర్డు పరీక్షలు రాయడానికి విద్యార్థులు పడుతున్న అవస్థలను ప్రభుత్వ అధికారులు ఇప్పటికైనా గుర్తించాలని దాదాపుగా 60 కిలో మీటర్లు ప్రయాణం చేస్తూ మండలానికి చేరుకొని పదవ తరగతి బోర్డు పరీక్షలు రాస్తున్నారని అన్నారు
జిల్లా కలెక్టర్ ఈ గురుకుల పాఠశాలపై సీరియస్ గా పరిగణించాలనీ, టేకులపల్లి మండలంలో ప్రభుత్వ స్థలాలు, భవనాలు అందుబాటులో ఉన్నప్పటికీ పాఠశాలను ఖమ్మం జిల్లాకు తరలించకపోవడం వెనుక ఉన్న అదృశ్య శక్తులెవరో తేల్చాలనీ, వెంటనే విచారణ జరిపి, వచ్చే విద్యా సంవత్సరం (2026-27) నుండి పాఠశాల టేకులపల్లిలోనే నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో, సేవాలాల్ సేన ఆధ్వర్యంలో మండల ప్రజలు, విద్యార్థి సంఘాలతో కలిసి జిల్లా కలెక్టరేట్ ముట్టడికి కార్యక్రమానికి పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి లౌడియా వెంకటేష్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు బోడ రమేష్ నాయక్, జిల్లా అధికార ప్రతినిధి బానోతు నాగరాజు నాయక్, జిల్లా ప్రచార కార్యదర్శి జరుపుల లాలు నాయక్, లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్షులు బోడ బాలు నాయక్, ధరావత్ కోక్యా నాయక్, ధరావత్ బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సల్లోనిగూడెంలో వైభవంగా స్వామివారి కళ్యాణ మహోత్సవం





**భూదాన్ పోచంపల్లి, మార్చి 24 (జనంసాక్షి):**
మండలంలోని ధర్మారెడ్డి పల్లి గ్రామ పరిధిలోని సల్లోనిగూడెంలో శ్రీ అన్నపూర్ణా సమేత విశ్వేశ్వర స్వామి, శ్రీ సీతారామచంద్ర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా సోమవారం కళ్యాణ మహోత్సవాన్ని భక్తుల నడుమ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయి ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని దేవాలయ చైర్మన్ సామ రవీందర్ రెడ్డి ధర్మపత్ని కిరణ్మయి ఆధ్వర్యంలో నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొమిరె కిరణ్, సామ సులోచన జంగారెడ్డి, కనుక బోయిన లావణ్య భాస్కర్, కొమిరె విజయ్, మాజీ ఉపసర్పంచ్ సుర్వి కాటం రాజు గౌడ్, సుర్వి వెంకటేష్ గౌడ్, కళ్లెం జంగారెడ్డి, కాటేపల్లి బచ్చయ్య గౌడ్, సుర్వి యాదగిరి గౌడ్, గంగాపురం సత్యనారాయణ గౌడ్, ఎడ్ల రాఘవ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక భాగంగా హెల్త్ మిషన్

నేరేడుచర్ల (జనంసాక్షి).
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక హెల్త్ మిషన్ కార్యక్రమంలో భాగంగా మున్సిపాల్టీ పరిధిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి పున్న నాగిని ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంపును మున్సిపల్ చైర్మన్ కొణతం చిన వెంకట్ రెడ్డి ప్రారంభించారు. ఈ మెగా హెల్త్ క్యాంపులో కీళ్ల ఎముకల, వైద్య నిపుణులు డా నికిల్, 86 మందికి, జనరల్ మెడిసిన్, డా.అరుణ్ కుమార్,92 మందికి, శిశు వైద్య నిపుణులు, డా.వైష్ణవి,5 మంది, దంత వైద్య నిపుణులు,డా. యశ్వంత్,26 మందికి, కంటి వైద్య నిపుణులు,డా. ప్రత్యూష, 58 మందికి, స్త్రీ వైద్య నిపుణులు,డా.శ్వేత, 25 మందికి, మొత్తం 292 మందికి పరీక్షలు చేసి 70 మందిని సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేసి,విగిలిన వారికి అవసరమైన రక్త పరీక్షలు నిర్వహించి,అవసరం అయిన వారికి మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నూకల సందీప్ కుమార్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ నాగరాజు, కౌన్సిలర్స్ ఇంజమూరి శ్రీకాంత్, బొలిశెట్టి లక్ష్మయ్య, సిహెచ్ఓ సల్వాది శ్రీనివాస్, సూపర్వైజర్ ధనమ్మా, వెంకటేశ్వర్లు,ఎం.ఎల్ హెచ్పి లు, విద్య,రమ్య,రచన,అంజలి, ఎల్.టి ఉపేందర్, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 20% నిధులు కేటాయించాలి

- పిఆర్సి,పెండింగ్ డిఏ లను విడుదల చేయాలి
- సిపిఎస్ ను రద్దు చేయాలి
- కాంట్రాక్టు ఉపాధ్యాయులకు మినిమం టైమ్స్ ఇవ్వాలి,వారి సర్వీసును రెగ్యులర్ చేయాలి



**టేకులపల్లి,మార్చ్ 24(జనంసాక్షి):**
తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్(టిపిటిఎఫ్) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 20% నిధులు కేటాయించాలనే ప్రధాన డిమాండ్ తో పాటు ఉపాధ్యాయుల ఇతర ఆరు డిమాండ్ల సాధన కొరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయం (ఐడిఓసి) ఎదుట నిన్న నిరసన ప్రదర్శన నిర్వహించారు.ఈ నిరసన ప్రదర్శనుద్దేశించి టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బుటారి రాజు,జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు గుగులోత్ హరిలాల్ నాయక్,జోగా రాంబాబు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగ బలోపేతం కొరకు అధికార పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా, రాష్ట్ర విద్యా కమిషన్ రిపోర్టు కను గుణంగా రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 20% నిధులు కేటాయించి ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలని, పిఆర్సి ఫిట్మెంట్ను వెంటనే ప్రకటించి బడ్జెట్లో నిధులు కేటాయించాలని,రిటైర్డ్ టీచర్ల పెన్షనరీ ప్రయోజనా లను ఏక మొత్తంలో ఒకేసారి విడుదల చేయాలని, సిపిఎస్ ను రద్దు చేయాలని,2003 డిఎస్సి టీచర్లకు పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని,టీచర్ల పెండింగ్ బిల్లులు, పెండింగ్ డీఏలు విడుదల చేయాలని, విద్యా రంగంలో కాంట్రాక్ట్ ఉపాధ్యాయ వ్యవస్థను రద్దు చేయాలని,వారికి మినిమం టైం స్కేల్ ఇవ్వాలని,వారి సర్వీసును రెగ్యులరైజ్ చేయాలని, కేజీబీవీ,మోడల్ స్కూల్స్, గిరిజన ఆశ్రమ పాఠశాల ల్లోని సిఆర్టి లకు,రెసిడెన్షియల్ స్కూల్ టీచర్లకు నగదు రహిత వైద్య సదు పాయాన్ని కల్పించాలని అన్నారు.రాష్ట్ర బడ్జెట్లో కేటాయించిన అరకొర నిధులతో ప్రభుత్వ విద్యారంగాన్ని ఏ విధంగా బలోపేతం చేస్తారని, వెంటనే రాష్ట్ర బడ్జెట్లో ప్రభుత్వ విద్యారంగానికి 20% నిధులు కేటాయించాలని,లేనిచో టిపిటిఎఫ్ ఉద్యమాలను తీవ్రతరం చేస్తుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పిన మాట ప్రకారం కాంట్రాక్ట్ ఉపాధ్యాయ వ్యవస్థను రద్దు చేసి వారికి మినిమం టైం స్కేల్ ఇచ్చి,వారికి ఉద్యోగ భద్రత కల్పించి,వారి సర్వీసును రెగ్యులరైజ్ చేయాలని అన్నారు.సిపిఎస్ అనేది ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఒక మహమ్మారిగా మారినందున సిపిఎస్ ను వెంటనే రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వి, భద్రాద్రి జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు శివ ప్రశాంత్, వీరభద్రం సంఘీభావం తెలిపారు. అనంతరం జిల్లా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కు మెమోరాండం సమర్పించడం జరిగింది.ఈ నిరసన ప్రదర్శనలో టిపిటిఎఫ్ రాష్ట్ర పూర్వ కార్యదర్శి, అకడమిక్ సెల్ కన్వీనర్ ఎం.రామాచారి, రాష్ట్ర కౌన్సిలర్స్ కె.మాధవరెడ్డి, బి.ప్రసాద్ రావు జిల్లా ఉపాధ్యక్షులు పి.గంగరాజు, వి.సరియా,పి కృష్ణయ్య,జిల్లా కార్యదర్శులు జి.భాగ్య రావు,ఎస్.కృష్ణ బాబు, జిల్లా కౌన్సిలర్స్,మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కురుసం వెంకటేశ్వర్లు,బి.వెంకట్ రామ్, పి.సర్వేశ్వరరావు, బి.రామరాజు, పి.సమ్మయ్య, బి.రవి, సుందర్, రామనాథం, శ్రీనివాస్,చెన్నారావు,పి.సత్యనారాయణ,చింత బుచ్చిరాములు, పూర్ణిమ, కవిత,కన్నమ్మ, టీ.ఇమ్మానియేల్ , బి.కస్నా నాయక్, బి.లింబ్యా,

# మత్తు పదార్థాలను కూకటి వేళ్లతో పెగిలించే బాధ్యత యువతదే

## డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా పనిచేయాలి: వైరా ఏసిపి సారంగపాణి



**వైరా మార్చి 24 జనంసాక్షి**
తెలంగాణ రాష్ట్రంలో డ్రగ్స్ రహిత సమాజమే ధ్యేయంగా పనిచేయాలని తెలంగాణ రాష్ట్రంలో మత్తు పదార్థాలను కూకటివేళ్లతో పెగిలించే బాధ్యత యువతదేనని వైరా ఏసిపి ఎస్ సారంగపాణి అన్నారు.. వైరా మండలంలో తాటిపూడి రెబ్బవరం వైర మున్సిపాలిటీ పరిధిలోని ఎనిమిదో వార్డు బ్రాహ్మణపల్లి లో మరియు కేజీ సిరిపురం గ్రామంలో మత్తుపదార్థాలపై యువతకు ఈగల్ టీమ్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలోఅవగాహన సదస్సును నిర్వహించారు ఈ సందర్భంగా వైరా ఏసిపి ఎస్ సారంగపాణి మాట్లాడుతూ దేశంలో అనేక రకాలుగా డ్రగ్స్ యువత వినియోగిస్తున్నారని వాటిని వినియోగించడం వల్ల యువత నిర్వీర్యం అవుతుందని తక్షణమే యువత మత్తు పదార్థాలను విడనాడాలని లేని పక్షంలో క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు సర్పంచ్ శెట్టిపల్లి మాట్లాడుతూ గ్రామంలో మత్తు పదార్థాలకు బానిసలుగా మారుతున్న యువత సమాచారాన్ని పోలీసులకు చేరవేస్తే 2000 రూపాయల నగదు పురస్కారం అందజేస్తానని తెలిపారు అనంతరంఈగల్ టీం సీఐ బివి ప్రసాద్ మాట్లాడుతూ డ్రగ్స్ రహిత సమాజమే ధ్యేయంగా ప్రతి ఒక్కరు పని చేయాలని కోరారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని అవగాహన కల్పించాలని కోరారు. ఈగల్ ఫోర్ సిబ్బంది అనిల్ కుమార్ విజయ్ ఎక్సైజ్ శాఖ ఎస్సై సాయికుమార్ డిపార్ట్మెంట్ డిఆర్ఓ బి శ్రీను వైరా ఎస్సై పుష్పాల రామారావు ట్రైన్ ఎస్సై పవన్ కుమార్ పోలీస్ సిబ్బంది పంచాయతీ కార్యదర్శి శేషి రెడ్డి సిరిపురం జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయురాలు తదితరులు పాల్గొన్నారు



# భగత్ సింగ్ స్ఫూర్తితో మతోన్మాదులను గద్దె దించాలి

## సీపీఎం నాయకులు ఉరడీ,వడ్లమూడి

**ఖమ్మం రూరల్, మార్చి 24(జనంసాక్షి)**
అమరవీరులు భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్ ల స్ఫూర్తితో పోరాటాలు నిర్వహిస్తామని ఏదులాపురం మున్సిపాలిటీ సీపీఎం కార్యదర్శి ఉరడీ సుదర్శన్ రెడ్డి,ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి వడ్లమూడి నాగేశ్వరరావు అన్నారు. భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్ ల 95వ వర్ధంతి సందర్భంగా ఏదులాపురం గ్రామంలో యువతతో భారీ కాగడాల ప్రదర్శన,ఎం.వీ.పాలెంలో వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ కాగడల ప్రదర్శన విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సుదర్శన్ రెడ్డి,నాగేశ్వరరావు మాట్లాడుతూ... యుక్త వయసులోనే దేశం కోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన మహనీయులను నిత్యం స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు దుండిగల వెంకటే శ్వర్లు, నాగయ్య, మామిండ్ల రవీందర్ రెడ్డి,అనీష్,యండ్లపల్లి వెంకట రామయ్య, మునిగంటి వెంకటేశ్వర్లు, చావా నాగేశ్వరరావు, జక్కం పూడి నాగేశ్వరరావు,చాపల వెంకటేష్,కూసు సంజీవరెడ్డి, వడ్ల మూడి మల్లయ్య, రెంటాల నాగేశ్వరరావు,కొట్టే రామయ్య,తేనే శ్రీనివాసరావు, సూరిబాబు,నంద్ర రవి,రామగిరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## బాలల హక్కుల పరిరక్షణ కోసం

# ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలి

## గ్రామ సర్పంచ్, రమేష్

**తుంగతుర్తి మార్చ్ 24(జనంసాక్షి):**
బాలల హక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని గ్రామ సర్పంచ్ ఎం, రమేష్ అన్నారు మంగళవారం మండల పరిధిలోని కొత్తగూడ గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా బాలల హక్కుల పరిరక్షణకై మహిళా శిశు సంక్షేమం బాలల హక్కుల పరిరక్షణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాలలకు సంబంధించిన విషయాలపై అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు, గ్రామ స్థాయి బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటుచేసి 0 నుండి 18 సంవత్సరం లోపు పిల్లలకు ఎలాంటి సమస్య వచ్చిన ఈ కమిటీ సభ్యులు పిల్లల కోసం పని చెయ్యాలి అని తెలిపారు, బాలల పరిరక్షణ విభాగం నుండి ఆర్ లక్ష్మీ నరసయ్య మాట్లాడుతూ బాలల హక్కుల గురించి వారి సమస్యలు, బాల కార్మికులు ,రక్షణ చర్యలు, బాల్య వివాహాలు,, అధికారుల బాధ్యతలు చైల్డ్ హెల్ప్ లైన్ బాలలపై వేధింపులు మొదలైనా బాలలకు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ సూపర్వైజర్ స్వరూప రాణి ,బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ ఎ.శోభా రాణి , 1098 ఉమామహేశ్వరి,గ్రామ సభ్యులు వెంకన్న అంగన్వాడి టీచర్స్, లక్ష్మి బాయి,శారద, ప్రజా ప్రతినిదులు అధికారులు మరియు తల్లిదండ్రులు తదితరులు పాల్గొనారు.





# లయన్స్ క్లబ్ ఆఫ్ ఆధ్వర్యంలో చిరు వ్యాపారులకు గొడుగుల పంపిణీ

**టేకులపల్లి, మార్చ్ 24(జనంసాక్షి):**
లయన్స్ క్లబ్ ఆఫ్ టేకులపల్లి ఆధ్వర్యంలో సమాజ సేవకు నిదర్శనంగా నిలిచే ఒక గొప్ప సేవా కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా మంగళవారం టేకులపల్లి ప్రాంతంలోని రోడ్డు ప్రక్కన తోపుడుబండ్లపై పండ్లు, కూరగాయలతో చిరు వ్యాపారులు ఎండలో మగ్గుతుండడంతో నీడనిచ్చే గొడుగులను పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ ఆఫ్ టేకులపల్లి ఆధ్వర్యంలో గొడుగులను పంపిణీ చేసినందుకు చిరు వ్యాపారులు, ప్రజలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన డిస్ట్రిక్ట్ జీఎస్టీ కోఆర్డినేటర్ శ్రీ గుడిపురి వెంకటేశ్వర రావు, రీజనల్ చైర్ పర్సన్ సాతులూరి సత్యనారా యణ,లయన్స్ క్లబ్ ఆఫ్ టేకులపల్లి అధ్యక్షులు కేస వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఈ సేవా కార్యక్రమం సమర్థవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అతిథులు, వర్షాకాలంలో, ఎండా కాలంలో కూడా రోడ్డుపై వ్యాపారం చేసే చిన్న వ్యాపారులకు గొడుగులు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా సమాజంలో ఉన్న చిన్న వ్యాపారులకు సహాయం చేయడం మాత్రమే కాకుండా, వారి జీవితాలలో ఒక చిన్న సానుకూల మార్పు తీసుకురావడం లయన్స్ క్లబ్ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక లయన్స్ క్లబ్ సభ్యులు కూడా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. లయన్స్ క్లబ్ ఎప్పటికప్పుడు ఇలాంటి సేవా కార్య క్రమాలు నిర్వహిస్తూ సమాజానికి అండగా నిలుస్తోందని, భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు, స్థానిక ప్రజలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా రూపకల్పనలో నిర్లక్ష్యం వద్దు తహసీల్దార్ సరోజ పావని

## బీఎల్వోలు, సూపర్‌వైజర్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం

## 2025లో భాగంగా ముమ్మరంగా ఓటర్ల నమోదు ప్రక్రియ



**మాడ్గులపల్లి, మార్చి 24 ( జనంసాక్షి ):**
ఓటర్ల జాబితా నవీకరణ ప్రక్రియలో క్షేత్రస్థాయి అధికారులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని మాడ్గులపల్లి తహసీల్దార్ సరోజ పావని సూచించారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఆదేశాల మేరకు, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ 2025 లో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో బూత్ లెవల్ ఆఫీసర్లు సూపర్‌వైజర్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైందని, అర్హులైన ప్రతి ఒక్కరినీ ఓటర్లుగా చేర్చడమే లక్ష్యంగా పనిచేయాలని ఆదేశించారు. ముఖ్యంగా కొత్త ఓటర్ల నమోదు, మరణించిన వారి పేర్ల తొలగింపు, చిరునామా మార్పులు ఇతర సవరణల విషయంలో ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా చూడాలన్నారు. నాయబ్ తహసీల్దార్ కత్తుల సైదులు మాట్లాడుతూ, ఓటర్ల నమోదు ప్రక్రియలో సాంకేతికత వినియోగం పెరిగిందని, సంబంధిత మొబైల్ యాప్‌ల ద్వారా ఫీల్డ్ లెవల్ వెరిఫికేషన్‌ను పక్కాగా నిర్వహించాలని బీఎల్వోలకు దిశానిర్దేశం చేశారు. జాబితాలో ప్రతి ఓటరు వివరాలు సరిగ్గా ఉండేలా చూడటం బీఎల్వోల బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. ఈ శిక్షణ కార్య క్రమంలో గిరిధర్ సత్య నారాయణ, సీనియర్ అసిస్టెంట్ రమణశ్రీ, మండలంలోని బీఎల్వోలు, సూపర్ వైజర్లు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే ఈ జాబ్ మేళా లక్ష్యం



**దేవరకొండ, మార్చి 24(జనంసాక్షి)**
నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు దేవరకొండ పట్టణంలోని ఎం .కె.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్)లో మంగళవారం భారీ జాబ్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రమావత్ రవి మాట్లాడుతూ ప్రముఖ ఫార్మా సంస్థ ఎం.ఎస్.ఎన్ లాబొరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్‌లో 'ప్రొడక్షన్ ట్రైనీ' పోస్టుల భర్తీ కోసం తెలంగాణ స్కిల్స్ అండ్ నాలెడ్జ్ సెంటర్( టీ ఎస్ కే సి )హకారంతో ఈ నియామక ప్రక్రియ విజయవంతంగా నిర్వహించామని వెల్లడించారు. ఈ జాబ్ మేళాకు దేవరకొండ డివిజన్ పరిసర ప్రాంత నిరుద్యోగ యువత 100 మందికి పైగా పాల్గొన్నారు. ఈ జాబ్ మేళాకు రాము చౌహాన్ ఎల్ఐసి దేవరకొండ సీనియర్ మేనేజర్ ముఖ్యఅతిథిగా హాజరై ఇలాంటి జాబ్ మేళాను విద్యార్థులు సద్వినియోగపరచుకోవాలని పేర్కొన్నారు. జాబ్ మేళాలో ఎంపికైన విద్యార్థుల జాబితాను త్వరలో ప్రకటిస్తామని ఎం ఎస్ ఎన్ సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి కోటయ్య,టీఎస్ కేసి కోఆర్డినేటర్ సి.లింగమయ్య మెంటర్ ఆర్ శివకృష్ణ, వి యాదయ్య తదితర అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.